



Truth of News

PRGI Reg No: APTEL/26/A4782

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్: మొఘల్ ఇర్షాద్ బేగ్




అన్నమయ్య జిల్లా | సంపుటి: 01 | సంచిక : 357 | శుక్రవారం 17 జూలై 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

# అమెరికా రక్తదాహం

- ఇరాన్ అహ్వాజ్ పిల్లల క్యాన్సర్ ఆస్పత్రిపై దాడి
- అప్రమత్తమైన టెహ్రాన్
- భారీగా ప్రాణనష్టం జరగకుండా చర్యలు
- ఇరాన్ సైనిక బ్యారక్స్‌పై జరిగిన దాడిలో ఏడుగురు మృతి
- గల్ఫ్‌లోని అమెరికా స్థావరాలపై క్షిపణులు, డ్రోన్లను ప్రయోగించిన టెహ్రాన్?



టెహ్రాన్-సూర్య వాస్తవం

ట్రంప్ సేనలు ఇరాన్ పై విరుచుకుపడుతున్నాయి. అంతే దీటుగా టెహ్రాన్ తిప్పికొడుతోంది. వారి ఆర్థిక మూలాలపై దెబ్బ కొట్టడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నా.. ఐఆర్ జీసీ సేనలు అడ్డుకుంటున్నాయి. ఇప్పటికే ఇరాన్ లోని వంతెనలను యూఎస్ కూల్చేస్తోంది. జనావాసాలపై దాడిని ముమ్మరం చేసింది. తాజాగా అహ్వాజ్ లోని పిల్లల ఆస్పత్రిపై దాడికి దిగింది. దీంతో అప్రమత్తమైన ఇరాన్ సైన్యం పిల్లల క్యాన్సర్ ఆస్పత్రిని ముందుగానే ఖాళీ చేయించాల్సి వచ్చిందని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి తెలిపారు. భారీగా ప్రాణనష్టం జరగకుండా చూడగలిగామని చెప్పారు.

**వణుకుతున్న పశ్చిమాసియా**

దాడులు, ప్రతి దాడులతో పశ్చిమాసియా వణికిపోతోంది. ఇరాన్‌లోని పలు లక్ష్యాలపై అమెరికా దాడులు

- మిగతా 2లో..



## 9వ తరగతిలో థర్డ్ లాంగ్వేజ్ ఆపండి

### - ప్రభుత్వాన్ని కోరిన జస్టిస్ నాగరత్న

న్యూఢిల్లీ -సూర్య వాస్తవం

త్రి భాషా పథకంలో భాగంగా 9వ తరగతి విద్యార్థులకు థర్డ్ లాంగ్వేజ్ (ఆర్3)ని ప్రవేశపెట్ట వద్దని సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.వి.నాగరత్న గురువారం బహిరంగ కోర్టులో ప్రభుత్వానికి మౌఖికంగా విజ్ఞప్తి చేశారు. ఏడాది కాలంలో బోర్డు పరీక్షలు వున్నందున విద్యార్థులకు ఇది చాలా ఒత్తిడిగా వుంటుందని పేర్కొన్నారు. ఆరవ తరగతిలో థర్డ్ లాంగ్వేజ్‌ను ప్రవేశపెట్టాలని, 9వ తరగతిలో నిలిపివేయాలని అన్నారు. ఈ తృతీయ భాషను 9వ తరగతిలో ఆపేయాలి కానీ అప్పుడు ప్రవేశపెట్టరాదని డివిజన్ బెంచ్‌కు నేతృత్వం వహిస్తున్న ఆమె

- మిగతా 2లో..



## బంగాళాఖాతంలో పడవ బోల్తా..

# 500 మంది గల్లంతు

మయన్మార్ -సూర్య వాస్తవం

దారుణం జరిగింది. బంగాళాఖాతంలో రోహింగ్యాలు ప్రయాణిస్తోన్న రెండు పడవలు మునిగిపోయాయి. ఈ ప్రమాదంలో 500 మందికిపైగా ప్రాణాలు కోల్పోయని సమాచారం. జూన్ చివర్లో మయన్మార్‌లోని రాఖైన్ రాష్ట్రతీరం నుంచి రెండు పడవలు బయల్దేరాయి. బంగ్లాదేశ్‌లోని శరణార్థి శిబిరాల్లోని కొందరు కూడా ఆ పడవలు ఎక్కారు. ఒక బోట్‌లో 250 మంది ఉండగా.. ప్రయాణం ప్రారంభించిన కొద్దిసేపటికే అది కాంటాక్ట్ కోల్పోయింది. మరో పడవలో 280 మంది

- మిగతా 2లో..



## వర్షాకాల సమావేశాల్లో

# ఏడు బిల్లులు

### - ఐదు కొత్త బిల్లుల ఆమోదం కోసం జాబితా చేసిన కేంద్రం

న్యూఢిల్లీ -సూర్య వాస్తవం

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఈనెల 20 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో ప్రవేశపెట్టనున్న బిజినెస్ లిస్ట్‌ను లోక్‌సభ సెక్రెట రీ జనరల్ ఉత్పల్ కుమార్ సింగ్ గురువారం విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం ఐదు కొత్త బిల్లులను ప్రవేశపెట్టనుంది. వీటితో ఇప్పటికే లోక్‌సభలో ప్రవేశపెట్టిన రెండు బిల్లులను కూడా ఆమోదించుకునేందుకు జాబితా చేసింది. విదేశీ విరాళాల నియంత్రణ (ఎఫ్‌సీఆర్ఏ) సవరణ బిల్లును ఈ సమావేశాల్లో చర్చించి.. ఆమోదం తెలపనుంది. ఉభయ సభల సంయుక్త కమిటీ పరిశీలనలో ఉన్న 'వికసిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్ బిల్లు'ను కూడా


- మిగతా 2లో..

# మంత్రివర్గ విస్తరణ హంగామా

### - మంత్రుల జాబితా దాదాపు ఖరారైంది
### - 'లక్ష్మి'కి కూడా జాక్‌పాట్ తగిలే అవకాశం!

న్యూఢిల్లీ-సూర్య వాస్తవం

దీకే శివకుమార్ నేతృత్వంలోని మంత్రివర్గ విస్తరణ ప్రక్రియ మరింత ముమ్మరమైంది. పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మంత్రి పదవుల కోసం పోటీ పడుతున్నారు. ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్, మాజీ ముఖ్య మంత్రి సిద్దరామయ్య గురువారం ఢిల్లీలో కాంగ్రెస్ అగ్ర నాయకులతో చర్చలు జరిపారు. రెండో దశలో మంత్రివర్గంలోకి చేరనున్న మంత్రుల జాబితా దాదాపు ఖరారైంది. ఇదిలా ఉండగా, వచ్చే నెలలో ప్రారంభ మయ్యే అసెంబ్లీ సమావేశాలకు ముందే మంత్రివర్గ విస్తరణ జరుగుతుందని రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జి రణదీప్ సింగ్ సుర్జేవాలా తెలిపారు.



నాయకులు సిద్దరామయ్య, డీకే శివకుమార్ ఇద్దరూ గురువారం లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని ఆయన నివాసంలో కలుసుకుని, రాష్ట్ర ఇన్‌చార్జి రణదీప్ సుర్జేవాలాతో చర్చలు జరిపారు. అయితే, శివకుమార్ మరియు సిద్దరామయ్య కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేను కలవలేక పోయారు. ఖర్గే అత్యవసరంగా కర్ణాటకకు బయలు దేరాల్సి రావడంతో ఆయన వారిని కలవలేకపోయారు. "చర్చలు ఇప్పుడే ప్రారంభమయ్యాయి. ఇవి ప్రాథమిక చర్చలు,

- మిగతా 2లో..



## నీట్ లీక్ కేసులో

# కొత్త మలుపు

### - ఎన్‌టీఏ ప్రశ్నల రూపకర్త నుంచే
### - కెమిస్ట్రీ ప్రశ్నలు కొనుగోలు : సీబీఐ
### - రూ.5 లక్షలు చెల్లించి 111 ప్రశ్నలు ముందుగానే సేకరణ

న్యూఢిల్లీ -సూర్య వాస్తవం

దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన నీట్-యూజీ 2026 ప్రశ్నాపత్రం లీక్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. మహారాష్ట్రలోని లాతూర్‌కు చెందిన కోచింగ్ సెంటర్ యజమాని శివరాజ్ రఘునాథ్ మోటేగావంకర్ ఎన్‌టీఏ ప్రశ్నల రూపకల్పన కమిటీలో సభ్యుడిగా ఉన్న పి.వి కులకర్ణి నుంచి కెమిస్ట్రీ ప్రశ్నలను ముందుగానే పొందేందుకు రూ.5 లక్షలు చెల్లించినట్టు కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ).. ప్రత్యేక న్యాయస్థానానికి తెలిపింది. మోటేగావంకర్ బెయిల్ పిటిషన్‌కు వ్యతిరేకంగా దాఖలు చేసిన అఫిడవిట్‌లో సీబీఐ ఈ విషయాలను వెల్లడించింది. మోటేగావంకర్ కుమారుడు కులకర్ణి నిర్వహించే కోచింగ్

- మిగతా 2లో..

## దేశంలో జగన్నాథ రథయాత్రకు

# ఎంతో ప్రత్యేకత

- అమరావతిలో రథయాత్ర నిర్వహించడం ముదావహం
- రథయాత్రలో రథాన్ని లాగిన సీఎం చంద్రబాబు
- అమరావతి, పోలవరం పూర్తి చేస్తామని ప్రకటన
- ఆధ్యాత్మిక చింతన జీవితంలో భాగం కావాలని పిలుపు




అమరావతి -సూర్య వాస్తవం

భారతదేశంలో జగన్నాథ రథయాత్రకు ఎంతో ప్రత్యేకత ఉందన్న సీఎం చంద్రబాబు, ఒడిశాలోని పూరీలో జరిగే రథయాత్రలో అందరూ పాల్గొనడం సాధ్యం కాదన్నారు. ప్రతిఏటా ఇక నుంచి జగన్నాథ రథయాత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఇస్కాన్ ప్రకటించడం సంతోషదాయకమని తెలిపారు. పూరీ రథయాత్రకు ఎంతో విశిష్టత ఉందని, అలాంటి కార్యక్రమాన్ని అమరావతిలోనూ చేపట్టడం ఆనందంగా ఉందని చంద్ర బాబు పేర్కొన్నారు. రాజధాని అమరావతిలో తొలిసారిగా నిర్వహించిన జగన్నాథ రథయాత్ర కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని గుంటూరు జిల్లా వెంకట పాలెంలోని టీటీడీ వేంకటేశ్వర స్వామి ఆలయం నుంచి జగన్నాథ రథయాత్రకు శ్రీకారం చుట్టారు. రథాన్ని లాగే ముందు ఒడిశాలోని పూరీలో జగన్నాథ స్వామికి నిర్వహించే ప్రత్యేక పూజలను సీఎం చంద్రబాబు నిర్వహించారు. అనంతరం అమరావతి రాజధాని నగర బృహత్ ప్రణాళికతో కూడిన చిత్ర పటాన్ని తలపై పెట్టుకుని అమరావతి విశ్వ నగరంగా ఎదగాలని ముఖ్యమంత్రి

- మిగతా 2లో..



# నేడు క్యాబినెట్

### - పంచాయతీలకు ఆర్థిక స్వయంప్రతిపత్తి పునరుద్ధరణ చట్ట సవరణకు ఆమోదం

హైదరాబాద్ - సూర్య వాస్తవం

రాష్ట్ర మంత్రివర్గం శుక్రవారం భేటీ కానుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాయంలో మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశంలో గ్రామ పంచాయతీల ఆర్థిక స్వయం ప్రతిపత్తిని బలోపేతం చేయాలనే కీలకాంశంపై ప్రధానంగా చర్చించనున్నట్టు సమాచారం. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం, 2018లోని సెక్షన్ 70(3)కు సవరణకు సర్కారు సిద్ధమైందని సంబంధింత ఉన్నతాధికారులు తెలిపారు. ఇందుకు సంబంధించిన ఫైల్‌ను పంచాయతీ రాజ్ శాఖ ఇప్పటికే సిద్ధం చేసింది. దీనికి

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## బంగాళాఖాతంలో పడవ బోల్తా..

# 500 మంది గల్లంతు

(మొదటి పేజీ తరువాయి)

ఎక్కారు. అది జులై 8న అయేయార్వాడీ తీరంలో ఇది మునిగిపోయింది. అంతకంటే కొన్ని రోజుల ముందే మొదటి పడవ కూడా మునిగిపోయినట్లు వార్తలు వచ్చాయి.దీంతో ఈ ప్రమాదాలపై అంతర్జాతీయ వలసల సంస్థ, యునైటెడ్ నేషన్స్ హైకమిషనర్ ఫర్ రిఫ్యూజీస్ ఆందోళన వ్యక్తం చేశాయి. ప్రాథమిక దర్యాప్తు నివేదికల ప్రకారం.. రెండు పడవల్లోని ప్రయాణికులంతా మరణించి ఉంటారని ఈ సంస్థలు అంచనా వేశాయి.

# మంత్రివర్గ విస్తరణ హంగామా


(మొదటి పేజీ తరువాయి

కర్ణాటక మంత్రివర్గ విస్తరణ త్వరలోనే జరుగుతుంది," అని సమావేశం అనంతరం సుర్జేవాలా విలేకరులతో అన్నారు. "రాష్ట్ర శాసనసభ స్పీకర్ పదవితో పాటు కర్ణాటక మంత్రివర్గంలో 20 ఖాళీ పోస్టులు ఉన్నాయి. ఆ పోస్టులన్నింటినీ భర్తీ చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి," అని ఆయన అన్నారు.మంత్రివర్గ విస్తరణ ఎప్పుడు జరుగుతుందని అడగ్గా, ఆగస్టు 6న ప్రారంభమయ్యే రాష్ట్ర శాసనసభ సమావేశాలకు ముందే మంత్రివర్గ విస్తరణ జరిగే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బీకే హరిప్రసాద్ కూడా పాల్గొన్నారు. వర్గాల సమాచారం ప్రకారం, రాష్ట్రంలో మాజీ స్పీకర్ యు.టి. ఖాదర్ ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్నందున, ఖాళీగా ఉన్న స్పీకర్ పదవిని భర్తీ చేసే విషయంపై కూడా సమావేశంలో చర్చించారు. శాసన మండలి డిప్యూటీ స్పీకర్ పదవికి ఉన్న మరో ఖాళీని కూడా భర్తీ చేసే అవకాశం ఉంది. కులం, మతం, ప్రాంతం ఆధారంగా ప్రాతినిధ్యం ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారని సుర్జేవాలా తెలిపారు. మంత్రివర్గ విస్తరణలో యువ నాయకులకు ప్రాధాన్యత ఇచ్చే అవకాశం ఉందని, అలాగే ప్రస్తుతం కర్ణాటక మంత్రివర్గంలో మహిళా సభ్యులు ఎవరూ లేనందున, ఒక మహిళా మంత్రిని కూడా చేర్చుకునే అవకాశం ఉందని వర్గాలు తెలిపాయి. ఈ మహిళా కోటాలో మాజీ మంత్రి లక్ష్మీ హెబ్బాల్కర్‌కు మరోసారి జాక్‌పాట్ తగిలే అవకాశం ఉందని ఆ వర్గాలు పేర్కొన్నాయి.

## దేశంలో జగన్నాథ రథయాత్రకు

# ఎంతో ప్రత్యేకత







(మొదటి పేజీ తరువాయి)

ఆకాంక్షించారు. పూరీలో నిర్వహించే సంప్రదాయ క్రతువులో భాగంగా జగ న్నాథ రథం ముందు భాగాన్ని బంగారు చీపురుతో ఊడ్చి శుభ్రం చేశారు. ఆపై జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్రమ్మలు ఆశీనులైన రథాన్ని తాడుతో లాగారు. సీఎం చంద్రబాబుతో పాటు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నారా యణ, స్థానిక శాసనసభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు రథాన్ని లాగారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. అమరావతిలో మొదటిసారిగా నిర్వహించిన జగన్నాథ రథయాత్రలో పాల్గొనడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం తన పూర్వజన్మ సుకృతమని పేర్కొన్నారు. ఆధ్యాత్మిక సేవతో పాటు ప్రజా సేవలో ఇస్కాన్, అక్షయపాత్ర ఫౌండేషన్‌లు చక్కగా పనిచేస్తున్నాయని సీఎం చంద్రబాబు ప్రశంసించారు. దేశంలోని 16 రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో 25 వేలకు పైగా పాఠశాలలు, అంగన్‌వాడీల్లో ఆహారం అందిస్తున్నాయని తెలిపారు. ప్రపంచంలో ఇంత పెద్ద ఎత్తున 500 కోట్ల మందికి ఆహారం అందించడం అరుదైన విషయమన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 10 సెంట్రలైజ్డ్ కిచెన్ల ద్వారా ప్రతిరోజూ 1.80 లక్షల మంది విద్యార్థులకు అక్షయపాత్ర ఫౌండేషన్ ఆహారం అందిస్తోందని చెప్పారు. మానవ సంబంధాలు తగ్గిపోతున్నాయని, సామాజిక మాధ్యమాల ప్రతికూల ప్రభావం సమాజంపై పడుతోందని సీఎం చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. దీని కారణంగా కొన్ని కుటుంబాల్లో ఆత్మహత్యలు, చిన్నారులపై అఘాయిత్యాలు వంటి ఘటనలు జరుగుతున్నాయని అన్నారు. మన జీవితాల్లో ఒత్తిడి దూరం కావాలంటే ఆధ్యాత్మికత ఒక్కటే మార్గమని ఆయన పేర్కొన్నారు. మైక్రో ఫ్యామిలీలు కాకుండా ఉమ్మడి కుటుంబాలు ఉండాలని, అదే భారతీయ సంప్రదాయమని చెప్పారు. సమస్యలను, ఒత్తిడిని సమర్థంగా ఎదుర్కొనేలా ఆధ్యాత్మిక మార్గంలో మనల్ని మనం మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఏపీలో 5 వేల శ్రీవారి ఆలయాలను నిర్మించాలని నిర్ణయించామని సీఎం చంద్రబాబు తెలిపారు. సమాజం మొత్తాన్ని ప్రశాంతంగా ఉంచే క్షేత్రాలే దేవాలయాలని, వాటి ఆధ్యాత్మిక శోభకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. నాణ్యమైన జీవనం లేకపోతే ఎంత సంపద ఉన్నా నిరర్థకమని గుర్తించాలని సూచించారు. భారతీయ సంస్కృతిని కాపాడేందుకు ఇస్కాన్ వంటి సంస్థలతో కలిసి పనిచేస్తామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. అమరావతి, పోలవరం ప్రాజెక్టులను పూర్తి చేసి ఏపీ ప్రజలకు మేలు జరగాలన్నదే కూటమి ప్రభుత్వ సంకల్పమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. జగన్నాథ స్వామి రథయాత్ర తలపెట్టగానే అమరావతిలో వర్షం కురిసి చల్లని వాతావరణం ఏర్పడిందని అన్నారు. ఆ స్వామి కృప ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటున్నానని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

# అమెరికా రక్తదాహం

(మొదటి పేజీ తరువాయి)

చేయగా ఇరాన్ కూడా గల్ఫ్‌లోని అమెరికా స్థావరాలపై క్షిపణులు, డ్రోన్లను ప్రయోగించింది. ఇరాన్ నౌకాదళానికి, రివల్యూషనరీ గార్డులకు చెందిన కీలక స్థావరాలు ఉన్న ఓడరేవు పట్టణం బందర్ అబ్బాస్‌పై బుధవారం రాత్రి నుంచి గురువారం ఉదయం వరకూ అమెరికా దాడులు కొనసాగాయి. ఇరాన్ ఓడరేవులపై తాను విధించిన దిగ్బంధనాన్ని పట్టించుకోకుండా హార్ముజ్‌లో ప్రయాణిస్తూ ఇరాన్‌లోని ఖర్గ్ దీవి వైపు వెళుతున్న ఓ చమురు ట్యాంకర్‌పై అమెరికా వైమానిక దళం హెల్‌ఫైర్ క్షిపణులను (గగనతలం నుంచి భూమి పైకి ప్రయోగించేవి) ప్రయోగించింది. ఇవి చమురు ట్యాంకర్ చిమ్నీని తాకాయి. హెల్‌ఫైర్ క్షిపణి లేజర్ కిరణాలను అనుసరించి లక్ష్యాలను ఛేదిస్తుంది. తాజా దాడులలో తొలిసారిగా ఇరాన్ రాజధాని టెహ్రాన్‌పై కూడా అమెరికా గురి పెట్టింది. అహ్వాజ్‌లోని క్యాన్సర్ ఆస్పత్రి సమీప ప్రాంతాలపై క్షిపణులు పడ్డాయి. పెద్ద ఎత్తున శబ్దాలు రావడంతో రోగులు, వారి బంధువులు ప్రాణభయంతో పరుగులు తీశారు. బందర్ అబ్బాస్‌తో పాటు రస్క్, ఛాబహార్, అహ్వాజ్, కొనారక్, సిరిక్, ఖెష్మ్ సహా పలు నగరాలలో పేలుళ్లు సంభవించాయి.

బాలిస్టిక్ క్షిపణుల తయారీకి, అంతరిక్ష కార్యక్రమానికి కేంద్రమైన సెమ్నమ్ రాష్ట్రంలో కూడా పేలుళ్లు జరిగాయి. ఖెష్మ్, బందర్ ఇమామ్ ఖొమైనీ, బుషెహర్ సహా పలు దక్షిణ ప్రాంతాలలో సైతం పేలుడు శబ్దాలు వినిపించాయి. బుషెహర్‌లో పౌర అణు కేంద్రం ఉన్న విషయం తెలిసిందే. ఖెష్మ్‌లోని ఓ పారిశ్రామిక కేంద్రం దెబ్బతింది. టెహ్రాన్‌కు నైరుతి దిశగా 250 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఖాన్‌దాబ్‌లో కనీసం రెండు పేలుళ్లు జరిగాయని ప్రెస్ టీవీ తెలిపింది. అమెరికా దాడులను ఎదుర్కోవడానికి టెహ్రాన్‌లోని గగనతల రక్షణ వ్యవస్థలను ఇరాన్ క్రియాశీలకం చేసింది. అమెరికా దాడులు ఉధృతం కావడంతో హార్ముజ్‌లో ప్రయాణిస్తున్న నౌకలలో సిబ్బందిని ఉంచవద్దని ఇరాన్ ఆదేశాలు జారీ చేసింది. నౌకలలో పనిచేసే సిబ్బందిని సరఫరా చేసే దేశాలలో భారత్ మూడో స్థానంలో ఉంది. ప్రపంచవ్యాప్తంగా సుమారు మూడు లక్షల మంది భారతీయ నావికులు, సిబ్బంది, ఇంజినీర్లు నౌకలలో పని చేస్తున్నారు. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకూ హార్ముజ్‌లో ప్రయాణించే నౌకలలో భారతీయుల సేవలను ఉపయోగించుకోవద్దని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ ఓ ప్రకటనలో ఆదేశించింది. గత మూడు రోజుల వ్యవధిలో ఇద్దరు భారతీయ సిబ్బంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. కాగా హార్ముజ్‌లో వ్యూహాత్మక ప్రదేశమైన గ్రేటర్ తన్బ్ దీవిలోని ఇరాన్ రక్షణ, క్షిపణి కేంద్రాలను లక్ష్యంగా చేసుకొని అమెరికా దళాలు దాడి చేశాయి. సిస్తన్-బలూచిస్తాన్ రాష్ట్రంలో ఇరాన్ 388 వ ఇన్‌ఫాంట్రీ బ్రిగేడ్ బ్యారక్స్‌పై కూడా దాడి జరిగింది. ఈ దాడిలో సైనికులు సహా ఏడుగురు చనిపోయారు.

**చర్చల ఆలోచనే లేదు : ఇరాన్**

అమెరికాతో చర్చలను తిరిగి ప్రారంభించే ఆలోచన ఏదీ లేదని ఇరాన్ విదేశాంగ ప్రతినిధి ఇస్మాయిల్ బాఘై స్పష్టం చేశారు. అమెరికా సైనిక దాడుల నుంచి దేశాన్ని కాపాడుకోవడం పైనే ప్రస్తుతం దృష్టి పెట్టామని ఆయన చెప్పారు. అమెరికాతో కుదుర్చుకున్న ఎంఓయూకు కట్టుబడి ఉండాల్సిన అవసరం ఇక ఎంత మాత్రం లేదని తెలిపారు. ఇరాన్‌ను చర్చల వేదిక వద్దకు రప్పించేందుకే దాడులు చేస్తున్నామంటూ అమెరికా చేస్తున్న వాదనను ఆయన తోసిపుచ్చారు. ఎంఓయూలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో అమెరికా విఫలమైందని, అందుకే తామిచ్చిన హామీలపై పునరాలోచన చేస్తున్నామని చెప్పారు. ఎంఓయూ అమలుపై అమెరికాకు విశ్వాసం లేదని విమర్శించారు. తమ ప్రతిఘటన చర్యలకు ఇరాన్‌లో పెద్ద ఎత్తున మద్దతు లభిస్తోందని అంటూ అమెరికా సైనిక చర్యకు తగిన విధంగా జవాబిచ్చేందుకు తమ సాయుధ దళాలు సర్వసన్నద్ధంగా ఉన్నాయని బాఘై తెలిపారు.

**యూఎస్ సైనిక స్థావరాలే లక్ష్యంగా...**

ఇరాన్ కూడా ఏ మాత్రం వెనకడుగు వేయకుండా అమెరికా లక్ష్యాలపై దాడులు చేసింది. బహ్రైన్, కువైట్, జోర్డాన్‌పై విరుచుకుపడింది. జోర్డాన్‌లోని అమెరికా సైనిక కమ్యూనికేషన్ వ్యవస్థలు, ఇంధన నిల్వ కేంద్రాలపై కామికజ్ డ్రోన్లను ప్రయోగించింది. ఇరాన్ వైపు నుంచి వచ్చిన ఎనిమిది క్షిపణులను కూల్చేశామని జోర్డాన్ సైన్యం తెలిపింది. కువైట్, బహ్రైన్‌లోని అమెరికా స్థావరాలలో ఉన్న రాడార్, రక్షణ వ్యవస్థలపై ఇరాన్ దాడులు చేసింది. కువైట్‌లోని అలీ అల్ సలేం స్థావరంలో ఉన్న అమెరికా రాడార్ వ్యవస్థలు, పాట్రియాట్ రక్షణ వ్యవస్థలు, ఇంధన ట్యాంకులపై దాడులు జరిగాయి. ఇదే స్థావరంలోని సీ-రామ్ ముందస్తు హెచ్చరికల రాడార్ పైన, అమెరికా సైనికులు సమావేశమయ్యే ప్రదేశం పైన దాడి చేశామని రివల్యూషనరీ గార్డులు తెలిపారు.బహ్రెయిన్‌లో షేక్ ఇసా స్థావరంలోని కమ్యూనికేషన్-రాడార్ వ్యవస్థలు కూడా ఇరాన్ ?దాడికి గురయ్యాయి. తమ దేశంలోని మౌలిక సదుపాయాల జోలికి వస్తే చూస్తూ ఊరుకోబోనని, అమెరికా ప్రాంతీయ భాగస్వామ్య దేశాలలోని మౌలిక సదుపాయాలను ధ్వంసం చేస్తానని ఇరాన్ హెచ్చరించింది.

గల్ఫ్ ప్రాంతంలోని అన్ని మౌలిక సదుపాయాలను నామరూపాలు లేకుండా చేస్తామని ఇరాన్ సైనిక ప్రతినిధి ఇబ్రహిం జోల్ఫఘరి చెప్పారు. హార్ముజ్ ఓ రెడ్ లైన్ అని, దానిలో అమెరికా జోక్యాన్ని ఎప్పటికీ అనుమతించబోమని స్పష్టం చేశారు.

# వర్షాకాల సమావేశాల్లో ఏడు బిల్లులు

(మొదటి పేజీ తరువాయి)

ఆమోదించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఆదాయపన్ను సవరణ బిల్లు (ఆర్డినెన్స్ స్థానంలో), సుప్రీం కోర్టు (న్యాయమూర్తులు సంఖ్య) సవరణ బిల్లు (ఆర్డినెన్స్ స్థానంలో), జనన, మరణాల రిజిస్ట్రేషన్ సవరణ బిల్లు, జాతీయ గౌరవానికి అవమానాలను నివారించే (సవరణ) బిల్లు, సూక్ష్మ, చిన్న అండ్ మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి (సవరణ) బిల్లు వంటి కొత్త బిల్లులను కూడా ఈ సమావేశాల్లో తీసుకురానుంది. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను 33 నుంచి 37కి పెంచేందుకు చట్ట సవరణ చేయనుంది. గ్లోబల్ మార్కెట్ ఒడిదుడుకుల నేపథ్యంలో ఆదాయపు పన్ను చట్టంలో సవరణలు చేపట్టనుంది. జనన, మరణాల ఆలస్యం రిజిస్ట్రేషన్ల నిబంధనలను మరింత కఠినతరం చేయనుంది. జాతీయ గౌరవానికి భంగం కలిగించడాన్ని నిరోధించే చట్టానికి మరికొన్ని సవరణలు చేయనుంది. ఎంఎస్ఎంఈ రంగంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, ఆలస్యపు చెల్లింపుల పరిష్కారం కోసం సవరణలు చేయనుంది. రాష్ట్రాలు సొంతంగా ఎంఎస్ఎంఈ ఫెసిలిటేషన్ కౌన్సిళ్లను ఏర్పాటు చేసుకునేలా చట్ట సవరణ చేయనుంది. ఆగస్టు 13 తో ఈ వర్షాకాల సమావేశాలు ముగుస్తాయి.

**ఎంపీలకు సరికొత్త మార్గదర్శకాలు**

వర్షాకాల సమావేశాల్లో ఎంపీల కోసం సరికొత్త మార్గదర్శకాలను లోక్‌సభ సచివాలయం జారీ చేసింది. ముఖ్యంగా సభలో ప్రజాప్రతినిధుల వ్యక్తిగత గోప్యతను కాపాడటంతో పాటు పార్లమెంటు అంతర్గత భద్రతను మరింత బలోపేతం చేయడంపై ప్రత్యేక దృష్టి సారించింది. అందులో భాగంగా.. సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఆధునిక ఎలక్ట్రానిక్ పరికరాలపై సచివాలయం పూర్తిస్థాయి ఆంక్షలు విధించింది. సభా రికార్డులకు భిన్నంగా రహస్యంగా చిత్రాలు తీయడం, వీడియోలు రికార్డ్ చేయడం వంటి అనధికారిక చర్యలకు ఆస్కారం లేకుండా ఉండేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేసింది. డిజిటల్ భద్రతా ప్రమాణాల దృష్ట్యా సభలోకి ప్రవేశించే ప్రతి ఒక్కరూ ఈ నిబంధనలను తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. నూతన ఆదేశాల ప్రకారం.. సభలోకి స్మార్ట్ వాచీలు, స్మార్ట్ కళ్లద్దాలు, పెన్ కెమెరాల వంటి ఎలాంటి నిఘా ఆధారిత గ్యాడ్జెట్లనూ అనుమతించరు. పార్లమెంట్ ఆవరణలో ధర్నాలు, రాజకీయ నిరసనలు చేపట్టడంపై పూర్తి నిషేధం విధించారు. అలాగే సభా సమయాన్ని, వాతావరణాన్ని దెబ్బతీసేలా ప్లకార్డులు ప్రదర్శించడం, ఆయుధాలు తీసుకురావడం వంటి చర్యలను పూర్తిగా నిరాకరించారు. వీటితో పాటు పార్లమెంటు పరిధిలో ఎలాంటి మతపరమైన కార్యక్రమాలు లేదా పూజలు నిర్వహించకూడదని స్పష్టం చేస్తూ, సభా మర్యాదలను, శాంతిభద్రతలను కాపాడేందుకు ఎంపిలందరూ సహకరించాలని లోక్‌సభ సచివాలయం కోరింది.

**డీలిమిటేషన్ బిల్లుపై అఖిలపక్ష సమావేశం నిర్వహించాలి – ప్రధాని మోడీకి ఖర్గే లేఖ**

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టనున్న సవరించిన డీలిమిటేషన్ బిల్లుపై అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ప్రధాని మోడీకి ఆయన లేఖ రాశారు. బిల్లును సభలో ప్రవేశపెట్టే ముందు పార్టీలకు వాటిని పూర్తిగా పరిశీలించే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్‌లో కూడా డీలిమిటేషన్ ప్రతిపాదనలపై అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రికి పలుమార్లు లేఖలు రాసినా స్పందన రాలేదని ఖర్గే గుర్తు చేశారు. తమ అభ్యర్థనలను కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదని అన్నారు. ఏప్రిల్ 17న లోక్‌సభలో ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లు-2026కు అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీ లభించకపోవడంతో అది ఆమోదం పొందలేదని గుర్తు చేశారు. ఇప్పుడు అదే బిల్లును సవరించి వర్షాకాల సమావేశాల్లో మళ్లీ తీసుకురా నున్నట్లు మీడియాలో వార్తలు వస్తున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సవరించిన డీలిమిటేషన్ ప్రతిపాదనలు, అనుబంధ అంశాలపై అన్ని రాజకీయ పార్టీలతో చర్చించాలని ఖర్గే కోరారు. బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే ముందు వాటిని అధ్యయనం చేసేందుకు తగిన సమయం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. డీలిమిటేషన్ బిల్లు-2026, కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లు-2026 కూడా ఏప్రిల్‌లో లోక్‌సభలో ఆమోదం పొందలేదు. ఈ ప్రతిపాదనల ప్రకారం లోక్‌సభ స్థానాల సంఖ్యను 850కు పెంచనున్నారు.

## నీట్ లీక్ కేసులో

# కొత్త మలుపు

(మొదటి పేజీ తరువాయి)

తరగతులకు హాజరవుతుండగా.. ఆ తరగతుల ద్వారానే ప్రశ్నలు అందినట్టు సీబీఐ ఆరోపించింది.దర్యాప్తులో భాగంగా మోటేగావంకర్ మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్న సీబీఐ.. అందులో 36 ఫోటోలను గుర్తించింది. వీటిలో ఐదు ఫోటోలు డూప్లికేట్లు కాగా మొత్తం 132 చేతిరాత కెమిస్ట్రీ ప్రశ్నలు ఉన్నాయని తెలిపింది. వీటిలో 111 ప్రశ్నలు ఎన్‌టీఏ రూపొందించిన నీట్-యూజీ 2026 మాస్టర్ ప్రశ్నాపత్రంలోని ప్రశ్నలతో సరిపోలినట్టుగా గుర్తించినట్టు వెల్లడించింది. ఈ ప్రశ్నలను మోటేగావంకర్ స్వయంగా చేతిరాతతో నోట్ చేసుకున్నట్టు అనుమానిస్తున్న సీబీఐ.. ఫోన్ మెటాడేటా విశ్లేషణలో ఆ ఫోటోలు మే 3న జరిగిన పరీక్షకు దాదాపు పది రోజుల ముందే తీసినట్టు తేలిందని పేర్కొంది. అలాగే లీకైన ప్రశ్నలను పొందేందుకు చెల్లించినట్టు ఆరోపిస్తున్న రూ.5 లక్షల నగదును సహనిందితుడు మనోజ్ భగవన్‌రావ్ షిరురే సూచన మేరకు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపింది. నీట్ పశ్నాపత్రం లీక్ కేసులో ఇప్పటి వరకు 13 మందిని సీబీఐ అరెస్టు చేయగా.. వారందరూ ప్రస్తుతం జ్యుడిషియల్ కస్టడీలో ఉన్నారు. ఈ ఏడాది మే 3న నిర్వహించిన నీట్-యూజీ పరీక్ష ప్రశ్నాపత్రం లీక్ ఆరోపణల నేపథ్యంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) అదేనెల 12న పరీక్షను రద్దు చేసిన విషయం విదితమే. అనంతరం జూన్ 21న మళ్లీ పరీక్షను నిర్వహించింది.

# 9వ తరగతిలో థర్డ్ లాంగ్వేజ్ ఆపండి

(మొదటి పేజీ తరువాయి)

వ్యాఖ్యానించారు. 10వ తరగతి బోర్డు పరీక్షల ఒత్తిడి 8వ తరగతి నుండే ఆరంభమవుతుందన్నారు. ఆరవ తరగతిలోనే ఈ థర్డ్ లాంగ్వేజ్‌ను ఎందుకు ప్రవేశపెట్టరాదని ప్రశ్నించారు. 10వ తరగతికి ఉద్దేశించిన పాఠాలు 8వ తరగతిలోనే ప్రారంభమయ్యేవని, ఇదంతా కూడా 1976 నాటి సంగతని, అప్పడే అలా వుంటే ఇక ఇప్పుడు పిల్లలపై ఆ ఒత్తిడి, భారం ఎలా వుంటుందో ఊహించుకోవచ్చని ఆమె వ్యాఖ్యానించారు. తమిళనాడులో నవోదయ పాఠశాలల ఏర్పాటుకు సంబంధించిన పిటిషన్లపై కోర్టు విచారణ జరుపుతోంది. నవోదయ పథకం ద్వారా సెంట్రల్ స్కూళ్ళ ప్రయోజనాలను తమిళనాడుకు చెందిన పిల్లలు పొందకుండా నిరాకరించవద్దంటూ తమిళనాడు ప్రభుత్వానికి జస్టిస్ నాగరత్న సూచించారు. నవోదయ పాఠశాల్లో చేరే అవకాశాన్ని పిల్లలకు తిరస్కరించకుండా తమిళనాడు తన సొంత విద్యా వ్యవస్థను అమలు చేసుకోవచ్చని సూచించారు. త్రి బాషా పథకం కింద హిందీ తప్పనిసరి కాదని ఆమె పేర్కొన్నారు.


# నేడు క్యాబినెట్

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలపనుంది. ప్రస్తుతం గ్రామ పంచాయతీలకు వచ్చే అన్ని నిధులను సమీప ప్రభుత్వ ట్రెజరీలోనే జమ చేయాలనే నిబంధన ఉంది. దీని వల్ల పంచాయతీలు తమ సొంత ఆదాయాన్ని అవసరమైన సమయంలో వినియోగించుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. దీంతో స్థానిక సంస్థల ఆర్థిక స్వతంత్రతపై ప్రతికూల ప్రభావం పడింది. ఈ నేపథ్యంలో వాటి సొంత ఆదాయంపై విధించిన పరిమితులను తొలగించి, పాత విధానాన్ని పునరుద్ధరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతిపాదిత సవరణ ప్రకారం గ్రామ పంచాయతీల సొంత ఆదాయాన్ని ట్రెజరీ ఖాతాలో కాకుండా నేరుగా గ్రామ పంచాయతీ బ్యాంకు ఖాతాలోనే జమ చేసే అవకాశం కల్పించనున్నారు. ఈ మేరకు క్యాబినెట్‌లో చర్చించి, ఆమోదం తెలపనున్నట్టు సమాచారం.

# సంపాదకీయం

## అమెరికా యూ టర్న్...





రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాలపై 500 శాతం సుంకాన్ని విధించాలనే ప్రతిపాదనలను అమెరికా కాస్త వెనక్కి తగ్గింది. ఇది భారత్, చైనాకు ఊరట కలిగించే అంశంగా విశ్లేషకులు భావిస్తున్నారు. అమెరికాలో ప్రవేశపెట్టిన రష్యా ఆంక్షల బిల్లును సవరించారు. ప్రతిపాదిత గరిష్ట సుంకాన్ని 500 శాతం నుంచి 100 శాతానికి తగ్గించింది. ఈ బిల్లు చట్టంగా మారితే, భారత్ వంటి ప్రధాన రష్యన్ చమురు దిగుమతిదారులకు మేలు జరగనుంది. ఇప్పటి వరకు ఎదుర్కొంటున్న ఆర్థిక ఒత్తిడి నుంచి ఉపశమనం కలగవచ్చు. రిపబ్లికన్-డెమోక్రటిక్ చట్టసభ సభ్యులు మంగళవారం రష్యా ఆంక్షల బిల్లు సవరించిన ప్రతిని ప్రవేశపెట్టారు. ఈ కొత్త ముసాయిదా, రష్యా నుంచి చమురు, గ్యాస్ కొనుగోలు చేసే దేశాలపై గరిష్టంగా 100 శాతం సుంకాన్ని విధించాలని ప్రతిపాదిస్తోంది. గతంలో, ఈ బిల్లు అటువంటి అన్ని దేశాలపై 500 శాతం సుంకాన్ని విధించాలని కోరింది. అగ్రరాజ్యం అమెరికాకు డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడు అయ్యాక భారత్‌కు మొదలైన కష్టాలు ఇంకా కొనసాగుతున్నాయి. ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలతో భారత్ ఆర్థికంగా ఒడిదుడుకులు ఎదుర్కొటోంది. అమెరికా వెళ్లేవారు ఇబ్బంది పడుతన్నారు. ఇక ప్రతీకార సుంకాలు భారత వ్యాపార ఎగుమతులను దెబ్బతీస్తున్నాయి. ఇప్పటికే అనేక కారణాలతో దిగుబతులపై 25 శాతం నుంచి 50 శాతం వరకు సుంకాలు అమలు అవుతున్నాయి. తాజాగా రష్యాఉక్రెయిన్ యుద్ధాన్ని సాకుగా చూపి ట్రంప్ చట్ట సవరణ తీసుకురాబోతున్నారు.

రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు చేసే దేశాలపై విధించాలనుకున్న సుంకాల గరిష్ట పరిమితిని 500 శాతం నుంచి 100 శాతానికి తగ్గించారు. ఈ బిల్లు రష్యా నాయకులు, ఆర్థిక సంస్థలు, ఇంధన సంబంధిత ప్రాజెక్టులను నేరుగా లక్ష్యంగా చేసుకుంటుంది. ఈ చట్టం (శాంక్షనింగ్ రష్యా యాక్ట్)ను ఇటీవల మరణించిన సెనేటర్ లిండ్సే గ్రాహమ్ ప్రతిపాదించారు. దీని ద్వారా అధ్యక్షుడికి రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకునే దేశాలపై అసాధారణ స్థాయిలో సుంకాలు విధించే అధికారం లభిస్తుంది. మొదట్లో దీనిని ఆర్థికంగా బలహీనపరిచే శక్తివంతమైన చర్యగా అభివర్ణించారు. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు పెరగడంతో సుంకాల పరిమితిని 100 శాతానికి తగ్గించి సవరించారు. ఈ మార్పులకు ప్రభుత్వ, వ్యతిరేక పక్షాల నుంచి మద్దతు లభించింది. గ్రాహమ్ రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్, చైనా, బ్రెజిల్ వంటి దేశాలు యుద్ధానికి పరోక్షంగా నిధులు సమకూరుస్తున్నాయని ఆరోపించారు. ఈ బిల్లు అమల్లోకి వస్తే ఆ దేశాలు రష్యా ఇంధనం కొనకుండా అడ్డుకుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. సవరించిన రూపంలో ఈ నిబంధనలు మిత్రరాజ్యాలకు అనుకూలంగా ఉన్నాయి. లక్ష్యంగా మారే దేశాల్లో చైనా, భారత్, స్లోవేకియా, హంగరీ, అజర్‌బైజాన్ ఉన్నాయి. రష్యా సహజ వాయువును దిగుమతి చేసుకునే ప్రధాన దేశాల్లో చైనా, ఫ్రాన్స్, జపాన్, హంగరీ, బెల్జియం ఉన్నాయి. రష్యా వాయువు ఎగుమతుల్లో 15 శాతం కంటే తక్కువ దిగుమతి చేసి, సరఫరాలను తగ్గించే చర్యలు తీసుకుంటున్న దేశాలకు ఈ బిల్లులో మినహాయింపులు ఇచ్చారు. ఇది జపాన్, ఫ్రాన్స్‌కు ప్రత్యేకంగా ప్రయోజనకరంగా ఉంటుంది. మధ్యప్రాచ్యంలో సంక్షోభం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలు మళ్లీ పెరుగుతున్నాయి.

ఈ పరిస్థితిలో సరఫరాలో అంతరాయం కలగకుండా ఉండేందుకు అమెరికా రష్యా ఇంధనంపై మినహాయింపులు ఇచ్చింది. ప్రస్తుతం ఆ మినహాయింపులను తొలగించే యోచనలో ఉంది. ట్రంప్ పిచ్చి చేష్టలతో మళ్లీ చమురు సంక్షోభం నెలకొనే ప్రమాదం ఉంది. రష్యా నుంచి ముడి చమురును అత్యధికంగా కొనుగోలు చేసే దేశాల్లో భారత్, చైనా ఉన్నాయని అమెరికా భావిస్తోంది. సవరించిన బిల్లు ప్రకారం, రష్యా నుంచి అత్యధికంగా చమురు, సహజ వాయువును కొనుగోలు చేసే మొదటి ఐదు దేశాలకు మాత్రమే గరిష్ట సుంకాలు వర్తిస్తాయి. గతంలో, ఈ నిబంధన దిగుమతి చేసుకునే అన్ని దేశాలకు వర్తించేది. ఈ బిల్లును దివంగత రిపబ్లికన్ సెనేటర్ లిండ్సే గ్రాహం, డెమోక్రటిక్ సెనేటర్ రిచర్డ్ బ్లూమెంతల్ ప్రవేశపెట్టారు. సవరించిన ఈ బిల్లుకు రిపబ్లికన్,డెమోక్రటిక్ పార్టీల నుంచి కూడా మద్దతు లభిస్తోంది. సెనేట్ వర్గాల సమాచారం ప్రకారం, ప్రస్తుతం 26 మంది చట్టసభ్యులు ఈ బిల్లుకు సహ-ప్రాయోజకులుగా ఉన్నారు. ఇది కాంగ్రెస్‌లో ముందుకు సాగే కొద్దీ మరింత మద్దతు పొందే అవకాశం ఉంది. ఈ ప్రతిపాదన ప్రస్తుతం అమెరికా కాంగ్రెస్‌లో పరిశీలనలో ఉంది. కాంగ్రెస్ ఆమోదం, అధ్యక్షుడి అంగీకారం లభించిన తర్వాతే ఇది చట్టంగా మారుతుంది. అందువల్ల, భారత్ సహా ఇతర దేశాలు ఈ బిల్లు పురోగతిని నిశితంగా గమనిస్తున్నాయి.

# ఎమ్మెల్యేల్లో అంతర్గత అసహనం

**విజయవాడ - సూర్య వాస్తవం**




ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చిన తర్వాత తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం పటిష్టమైన పాలనపై దృష్టి పెట్టినప్పటికీ, తెరవెనుక పార్టీ ఎమ్మెల్యేలలో పెరుగుతున్న అసంతృప్తి ఇప్పుడు అధిష్ఠానానికి సరికొత్త సవాల్‌గా మారుతోంది. అయితే, ఈ అసంతృప్తికి ప్రభుత్వంపై వ్యతిరేకత కానీ, నిధుల కొరత కానీ కారణం కాకపోవడం ఇక్కడ అసలు ట్విస్ట్. క్షేత్రస్థాయిలో తమకు దశాబ్దాలుగా శత్రువులుగా ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ద్వితీయ శ్రేణి నాయకులను, ప్రత్యర్థులను ప్రభుత్వం ఆర్థికంగా దెబ్బతీయకపోగా, అయాచితంగా కొన్ని నిర్ణయాల వల్ల వారు మరింత బలోపేతం అవుతుండటమే ఈ అసంతృప్తికి ప్రధాన కారణం. ఈ అంతర్గత అసహనానికి తాజా ఉదాహరణగా గన్నవరం శాసనసభ్యుడు యార్లగడ్డ వెంకట్రావు నిలిచారు. గన్నవరం నియోజకవర్గంలో గత ప్రభుత్వ హయాంలో టీడీపీ కేడర్‌ను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అనుచరులకు, ఆయనకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచే ఒక ప్రముఖ కన్స్ట్రక్షన్ సంస్థకు గన్నవరం ఎయిర్‌పోర్ట్ టెర్మినల్ పెండింగ్ పనుల కాంట్రాక్ట్ దక్కడంపై వెంకట్రావు తీవ్ర అసంతృప్తికి లోనయ్యారు. తమ కళ్ల ముందే ప్రత్యర్థులు ప్రభుత్వ కాంట్రాక్టుల ద్వారా మళ్లీ ఆర్థికంగా పుంజుకుంటుంటే, నియోజకవర్గంలో తమ రాజకీయ ఉనికి ఏమవాలనే ఆందోళన ఆయనను బహిరంగం గానే మాట్లాడేలా చేసింది. వెంకట్రావు లేవనెత్తిన ఈ అంశం కేవలం గన్నవరానికి మాత్రమే పరిమితం కాలేదు, రాష్ట్రవ్యాప్తంగా మెజార్టీ టీడీపీ ఎమ్మెల్యేల అంతర్గత సమస్య ఇదేనని పొలిటికల్ సర్కిల్స్ లో విశ్లేషణలు సాగుతున్నాయి. గత ఐదేళ్లపాటు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తీవ్ర అణచివేతకు గురై, ఆస్తులు నష్టపోయి, పార్టీ కోసం నిలబడిన కార్యకర్తలపై నమోదైన పాత కేసులు ఇప్పటికీ పూర్తిగా పరిష్కారం కాలేదు. ఒకవైపు సొంత కేడర్ పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరుగుతుంటే, మరోవైపు ప్రత్యర్థి పార్టీ నేతలు అధికార యంత్రాంగంలోని కొందరు అధికారుల అండతో యథేచ్ఛగా తమ వ్యాపారాలను, ఆర్థిక సామ్రాజ్యాలను కాపాడుకోవడం ఎమ్మెల్యేలకు మింగుడుపడటం లేదు. అధికారంలోకి వచ్చిన కొత్తలో సహజంగానే అధికారులు పాత కాంట్రాక్టర్ల పెండింగ్ పనులను క్లియర్ చేయడం, సాంకేతిక కారణాల వల్ల పాత సంస్థలకే ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంటుంది. కానీ, రాజకీయ క్షేత్రంలో ఇది తప్పుడు సంకేతాలు పంపుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రత్యర్థులను ఆర్థికంగా దెబ్బతీయకపోతే, వారు రాబోయే రోజుల్లో మళ్లీ పుంజుకుని తమపైకే రాజకీయంగా దాడికి వస్తారనే భయం టీడీపీ ఎమ్మెల్యేలలో స్పష్టంగా కనిపిస్తోంది. అధికారుల నిర్ణయాలు తమ రాజకీయ భవిష్యత్తును దెబ్బతీస్తున్నాయని వారు అంతర్గత సమావేశాల్లో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ప్రభుత్వ నిర్వహణ, పాలనాపరమైన సంస్కరణలపైనే పూర్తి దృష్టి పెట్టిన టీడీపీ హైకమాండ్‌కు, సొంత పార్టీ శాసనసభ్యుల మనోభావాలను , క్షేత్రస్థాయిలో జరుగుతున్న లోపాలను గమనించడానికి తగినంత తీరిక లేనట్లు కనిపిస్తోంది. పార్టీ కోసం కష్టపడిన వారికి తగిన ప్రాధాన్యత దక్కడం లేదనే భావన కేడర్‌లో బలపడితే, అది రాబోయే రోజుల్లో ప్రభుత్వ ఇమేజ్‌పై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఎమ్మెల్యేలు నేరుగా అసెంబ్లీ లోపల లేదా బహిరంగ వేదికలపై అసంతృప్తిని వెళ్లగక్కకముందే అధిష్ఠానం జోక్యం చేసుకోవాల్సి ఉంటుంది. టీడీపీ అగ్రనాయకత్వం ఈ తీవ్రతను గుర్తించి, నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేల సమస్యలను ఆలకించకపోతే పరిస్థితి చేయిదాటిపోయే ప్రమాదం ఉంది. బ్యూరోక్రసీ తీసుకునే నిర్ణయాలు పార్టీ రాజకీయ ప్రయోజనాలకు గొడ్డలిపెట్టుగా మారకుండా ఒక స్పష్టమైన కోఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని టీడీపీ సీనియర్ నేతలు అనుకుంటున్నారు.

### చంద్రబాబుకు తీరక లేదు... లోకేష్ బిజీ బిజీ

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇది మంచి ప్రభుత్వం అనే నినాదంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనను ముందుకు తీసుకెళ్తున్నారు. అయితే, ఈ మంచితనం ఇప్పుడు సొంత పార్టీ ఎమ్మెల్యేలకు, ముఖ్యంగా క్షేత్రస్థాయిలో కష్టపడిన కీలక నేతలకు ఒక కొత్త తలనొప్పిగా మారింది. తెలుగుదేశం పార్టీ లోని కొందరు సిట్టింగ్ ఎమ్మెల్యేలలో అంతర్గత అసంతృప్తి రోజురోజుకూ పెరిగిపోతోంది. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు వంటి నేతలు ఇటీవల బహిరంగంగానే తమ ఆవేదనను వెళ్లగక్కడం దీనికి నిదర్శనం. అయితే, ఈ అసంతృప్తి చంద్రబాబు నాయకత్వంపై కానీ, పార్టీ సిద్ధాంతాలపై కానీ కాదు. నియోజక వర్గాల స్థాయిలో తమ రాజకీయ, ఆర్థిక మనుగడకు పొంచి ఉన్న ప్రమాదంపైనే ఈ ఆందోళన అంతా. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో తీవ్రమైన అణచివేతను, ఆర్థిక నష్టాలను భరించి, నియోజకవర్గాల్లో పార్టీ జెండాను మోసి గెలిచిన టీడీపీ ఎమ్మెల్యేలకు ఇప్పుడు ఒక విచిత్రమైన పరిస్థితి ఎదురవుతోంది. ప్రభుత్వం అనుసరిస్తున్న ఉదార విధానాల వల్ల, నియోజక వర్గాల్లో పాత అధికార పార్టీకి చెందిన కాంట్రాక్టర్లు, మైనింగ్ మాఫియా, ఆర్థిక శక్తులు ఇప్పటికీ యథేచ్ఛగా తమ వ్యాపారాలను సాగిస్తూ ఆర్థికంగా మరింత బలం పుంజుకుంటున్నారు. రాజకీయం ముగిసింది.. ఇక అందరూ సమానమే అనే ప్రభుత్వ ధోరణి వీరికి వరంగా మారింది. ప్రత్యర్థులు ఇలాగే ఆర్థికంగా బలపడితే, రాబోయే రోజుల్లో వారు తమకే ఏకు మేకవుతారనే సహజమైన భయం టీడీపీ ఎమ్మెల్యేలను వెంటాడుతోంది. చెడ్డవాళ్లకు చూపించే అతి మంచితనం.. చివరికి తమ రాజకీయ జీవితాలకే చేటు చేస్తుందని వారు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎమ్మెల్యేలకు ఉన్న ఈ అంతర్గత, వ్యూహాత్మక సమస్యలను అధిష్ఠానానికి వివరించడం ఒక పెద్ద సవాలుగా మారింది. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు అమరావతి నిర్మాణం, సంక్షేమ పథకాల అమలు, రాష్ట్ర బడ్జెట్ నిర్వహణ వంటి భారీ బాధ్యతలతో క్షణం తీరిక లేకుండా గడుపుతున్నారు. మరోవైపు ఐటీ, నైపుణ్యాభివృద్ధి శాఖల మంత్రిగా నారా లోకేష్ కూడా నిరంతరం సమీక్షలు, పర్యటనలతో బిజీగా ఉన్నారు. కిందిస్థాయి ఎమ్మెల్యేల వ్యక్తిగత బాధలను, నియోజకవర్గాల గ్రౌండ్ రియాలిటీలను లోకేష్ ఒక్కరే పూర్తిగా వినడం లేదా పరిష్కరించడం ఆచరణాత్మకంగా సాధ్యం కావడం లేదు. దీనివల్ల క్యాడర్‌లో ఒక విధమైన ఒంటరితనం, ఆవేదన గూడుకట్టుకుంటున్నాయి. ఈ పొలిటికల్ గ్యాప్‌ను భర్తీ చేయడానికి టీడీపీ హైకమాండ్ తక్షణమే ఒక ప్రత్యేకమైన, అత్యంత నమ్మకమైన అంతర్గత వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పార్టీలోని సీనియర్ నేతలు లేదా పొలిట్‌బ్యూరో సభ్యులతో కూడిన ఒక ప్రత్యేక ఐదుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేసి, ప్రతి వారం ఎమ్మెల్యేలతో వన్-టు-వన్ సమావేశాలు నిర్వహించాలి.


తమ సమస్యలను క్లియర్ కట్‌గా చెప్పుకునే వేదిక ఉందని, తమ ఆందోళనలపై అధిష్ఠానం కచ్చితంగా యాక్షన్ తీసుకుంటుందనే గట్టి నమ్మకం ఎమ్మెల్యేలలో కలగాలి. అప్పుడే క్షేత్రస్థాయిలో అసంతృప్తి చల్లారి, ప్రభుత్వం-పార్టీల మధ్య సమన్వయం కుదురుతుంది. పాలనలో మంచితనం, పారదర్శకత ఎంత ముఖ్యమో.. క్షేత్రస్థాయిలో పార్టీని నమ్ముకున్న రాజకీయ సైనికులకు రక్షణ కల్పించడం కూడా అంతే ముఖ్యం. ప్రత్యర్థుల ఆర్థిక మూలాలను కట్టడి చేయకపోతే, రేపు స్థానిక సంస్థల ఎన్నికల్లో గానీ, భవిష్యత్తు రాజకీయాల్లో గానీ కూటమి తీవ్రమైన ప్రతిఘటనను ఎదుర్కోవాల్సి వస్తుంది. కాబట్టి, చంద్రబాబు-లోకేష్ ద్వయం ఇప్పటికైనా కిందిస్థాయి నేతల అంతర్గత ఆవేదనను గుర్తించి, వారి సమస్యల పరిష్కారానికి ఒక పటిష్టమైన వేదికను ఏర్పాటు చేయాలి. లేనిపక్షంలో, ఈ చిన్న చిన్న అసంతృప్తులే రాబోయే రోజుల్లో పెద్ద అంతర్గత కుమ్ములాటలకు దారితీసే ప్రమాదం ఉందనేది ఎక్కువ మంది అభిప్రాయం.


## మహిళా సంఘాల అభివృద్ధికి అడ్డుపడుతున్న

# ఎద్దులపల్లి ఏపీజీబీ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్

**- చెప్పులు అరిగేలా తిరుగుతున్నా కనికరం చూపించని అధికారి**

**పామిడి - సూర్య వాస్తవం :** మహిళా సంఘాల గోడు కలెక్టర్ కార్యాలయంలో విన్న వించినప్పటికీ స్పందించని గ్రామీణ బ్యాంకుఅధికారి, గుంతకల్ నియోజకవర్గం పామిడి మండలం రామగిరి గ్రామానికి చెందిన రాజేశ్వరి మహిళా సంఘం గత 15 సంవత్సరాల నుంచి ఎద్దులపల్లి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకులో రాజేశ్వరి సంఘం తఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా తీసుకున్న లోను కడుతున్నప్పటికీ గత కొద్ది రోజులుగా ఎద్దులపల్లి గ్రామీణ బ్యాంకు వారి మాటల తీరు నచ్చక పామిడి వేరే బ్యాంకులోకి బదిలీ అయిన సంఘం వారు ఎద్దుల పల్లి బ్యాంకులో ఉన్న రాజేశ్వరి సంఘం పొదుపు అకౌంట్లో ఉన్న అమౌంటు పామిడి బ్యాంకు వారికి ట్రాన్స్ఫర్ చేయాలని సంఘం తీర్మానం సీసీ సంతకంతో సంఘం వారు వెళ్లినప్పటికీ అది ఇది అని ఏదో ఒక సాకుతో మహిళా సంఘం వారిని ప్రతి రోజు తిప్పుకుంటుంటే బ్యాంకు చుట్టూ, విసుకు ఎత్తిన మహిళా సంఘం వాళ్లు కలెక్టర్ ఆఫీసులో వారి గోడు విన్నవించి అర్జీ ఇచ్చినప్పటికీ కలెక్టర్ ఆఫీసులో అర్జీ ఇస్తారా అంటూ కక్ష సాధింపుగా నేను చెప్పినదే వేదం అంటూ ఏపీజీపి బ్యాంకు ఎద్దులపల్లి ఫీల్డ్ ఆఫీసర్ మీరు ఎవరికి చెప్పినా ఏమి చేయలేరని నేను చెప్పిందే వేదం అంటూ మే 19 నుండి జూలై 16 గురువారం వరకు






రెండునెలలుగా చెప్పులు అరిగేలా తిరిగినప్పటికీ అడిగితే మా బ్యాంకులో నెట్‌లేదు ఇతర బ్యాంకులకి ట్రాన్స్ఫర్ చేయలేం ఇక్కడ అకౌంట్ చేసిన వారికి ప్రతి ఒక్కరికి అకౌంట్లో ఉండాలని వారు అకౌంట్లకు మాత్రమే ట్రాన్స్ఫర్ చేస్తామంటూ చెప్పినప్పటికీ అయ్యా ఇక్కడ ఉన్న అకౌంట్లన్నీ సంఘం ఏర్పడినప్పటినుండి ఉన్న అకౌంట్‌లు ఉన్నాయని చూపినప్పటికీ మీరెవరు అడగడానికి సిసి, ఏపీఎం లేదా అనిమేటర్ రావాలని దబాయిస్తూ మహిళా సంఘాలపై విరిచుక పడుతూ దుర్భాష లాడుతూ ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోపోండంటూ మహిళా సంఘాలపై విరుచుకుపడుతున్నారు. అనిమేటర్ ఆల్రెడీ మూడు సార్లు ఏపీజీబీ ఫీల్డ్ ఆఫీసర్ చుట్టూ బ్యాంకు చుట్టూ తిరిగినప్పటికీ ఎటువంటి స్పందన లేదని అనిమేటర్ చెప్పడంతో మహిళా సంఘాల వారు వెళ్లినప్పటికీ, అని మీటర్ సిసి ఏపియం వాళ్లు వస్తేనే స్పందిస్తామని ఏపీజీబీ ఫీల్డ్ ఆఫీసర్ చెప్పుకుంటూ కాలయాపన చేస్తూ ఉండడం గమనార్ధం, కలెక్టర్ కార్యాలయంలో అర్జీలు మొరపెట్టినప్పటికీ స్పందించని ఫీల్డ్ ఆఫీసర్ పై చర్యలు తీసుకొని మహిళా సంఘాల అభివృద్ధికి తోడ్పడాలని పామిడి వెలుగు ఆఫీస్ కార్యా లయం అధికారులపై ఎద్దులపల్లి ఏపీజీబీ ఫీల్డ్ ఆఫీసర్‌పై చర్యలు తీసుకోవాలని మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నారు. ఎద్దులపల్లి ఏపీజీబీ బ్యాంకు వీరి ప్రవర్తన నచ్చకనే ఆల్రెడీ పది సంఘాలు వేరే బ్యాంకులకి మారాయని అయినా వీళ్ళు పనితీరు మారలేదని మహిళా సంఘాలు గ్రామ ప్రజలు చుట్టుపక్కల గ్రామ ప్రజలు వాపో తున్నారు. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు ఇటువంటి అధికారులుపై చర్య లు తీసుకోవాలని, మహిళా అభివృద్ధికి తోడ్పడాలని,ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి తగిన న్యాయం చేయాలని మహిళా సంఘాలు ప్రజలు కోరుతున్నారు.

# ప్రగతి పథంలో ప్రభుత్వ పాఠశాలలు..

- పచ్చదనం.. భద్రత.. నాణ్యమైన విద్యకు ప్రభుత్వ బడులే చిరునామా
- విద్యార్థుల భద్రతకు పెద్దపీట
- ఘనంగా పాఠశాల భద్రత, ఆరోగ్య దినోత్సవం





**అనంతపురం /ఉరవకొండ - సూర్య వాస్తవం ప్రతినిధి :** కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా సరికొత్త మైలురాళ్లను అందు కుంటున్న ప్రభుత్వ బడులు.. పచ్చదనం-పరిశు భ్రతతో పాటు విద్యార్థుల భద్రతకే తొలి ప్రాధాన్యం! ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలలు అంటే కేవలం చదువు చెప్పే కేంద్రాలుగానే చూసేవారు. కానీ నేడు ఆ చిత్రపటం పూర్తిగా మారిపోయింది. ఆ బడుల్లో అడుగుపెట్టగానే పచ్చని చెట్లు కనువిందు చేస్తున్నాయి. ప్రశాంత వాతా వర ణం, శుభ్రమైన తరగతి గదులు ఆకట్టుకుంటున్నాయి. విద్యార్థుల మానసిక వికాసం, శారీరక ఆరోగ్యం రక్షణకు పెద్దపీట వేస్తూ ప్రభుత్వ బడులు ఆదర్శంగా నిలుస్తున్నాయి.

**1. పచ్చని ఒడిలో అక్షరాల వేదిక**

నేటి డిజిటల్ యుగంలో కాంక్రీట్ వనాల మధ్య పిల్లలు నలిగిపోతుంటే, మన ప్రభుత్వ పాఠశాలలు మాత్రం పచ్చటి ప్రకృతిని అందిస్తున్నాయి.

**హరిత హారం - తోటల పెంపకం:** పాఠశాల ఆవరణల్లో నాటిన మొక్కలు నేడు పెద్ద వృక్షాలై చల్లని నీడను ఇస్తున్నాయి.

**ఔషధ మొక్కల పెంపకం:** కొన్ని పాఠశాలల్లో విద్యార్థులే స్వయంగా కిచెన్ గార్డెన్స్, ఔషధ మొక్కలను పెంచుతూ ప్రకృతితో మమేకమవుతున్నారు.

**2. ఆరోగ్యం - పరిశుభ్రతకే తొలి ప్రాధాన్యం**

పిల్లల మానసిక వికాసానికి శారీరక ఆరోగ్యం ఎంతో ముఖ్యం. పాఠశాల భద్రత, ఆరోగ్య దినోత్సవం సందర్భం గా బడుల్లో తీసుకుంటున్న ప్రత్యేక చర్యలు అభినందనీయం.

**శుభ్రమైన తాగునీరు:** ప్రతి పాఠశాలలోనూ మినరల్ వాటర్ ప్లాంట్లు లేదా శుద్ధి చేసిన రక్షిత తాగునీటిని అందిస్తున్నారు.

**స్వచ్ఛమైన పరిసరాలు:** తరగతి గదులను నిరంతరం శు భ్రం చేయడం, బాలురు, బాలికలకు విడివిడిగా ఆధునిక మరుగుదొడ్ల సౌకర్యం కల్పించడంతో పాటు వాటి నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టారు.

**ఆరోగ్య తనిఖీలు:** ప్రభుత్వ వైద్యుల బృందం క్రమంతప్పకుండా పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తోంది.

**3. భద్రతతో కూడిన వాతావరణం అండ్ ఆధునిక బోధన**

బడికి పంపే పిల్లలు క్షేమంగా తిరిగి ఇంటికి వచ్చే వరకు తల్లిదండ్రులకు ధీమా కల్పించడమే ఈ భద్రతా ప్రమాణాల ముఖ్య ఉద్దేశం.

**రక్షణ గోడలు (కంపౌండ్ వాల్స్):** పాఠశాల చుట్టూ రక్షణ గోడలు నిర్మించడం ద్వారా బయటి వ్యక్తులు లేదా జంతువులు లోపలికి రాకుండా అడ్డుకుంటున్నారు.

**ప్రథమ చికిత్స కేంద్రాలు:** అత్యవసర సమయాల్లో విద్యార్థులకు తక్షణ వైద్యం అందించేందుకు ప్రతి బడిలోనూ 'ఫస్ట్ ఎయిడ్ కిట్స్' అందుబాటులో ఉంచారు. ఆటపాటల బోధన పుస్తకాల పురుగులుగా మార్చడం కాకుండా, ప్రయోగాత్మక పద్ధతుల్లో బోధన సాగుతోంది. ఇది పిల్లల్లో ఒత్తిడిని తగ్గించి, చదువుపై ఆసక్తిని పెంచుతోంది.

**సూర్య వాస్తవం విశ్లేషణ:**

ఒకప్పుడు ప్రభుత్వ బడి అంటే వెనుకడుగు వేసిన తల్లిదండ్రులు, నేడు ఇక్కడి మౌలిక వసతులు, భద్రతా ప్రమాణాలు, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని చూసి మురిసి పోతున్నారు.

పచ్చదనం, ఆరోగ్యం, భద్రతల సమ్మేళనంగా మారుతున్న మన ప్రభుత్వ పాఠశాలలు నిజంగానే భావి భారత పౌరులకు ఆదర్శ నిలయాలు!

## ప్రతి గ్రామానికి ప్రగతి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం

- ఎమ్మెల్యే బండారు శ్రావణి

- గడగడపకు తెలుగుదేశం, మన గడపకు - మన శ్రావణి



**పుట్లూరు - సూర్య వాస్తవం ప్రతినిధి :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో నిర్వహిస్తున్న "గడగడపకు తెలుగుదేశం", "మన గడపకు -- మన శ్రావణి" కార్యక్రమంలో భాగంగా సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పుట్లూరు మండలం కొత్తపల్లి, కొండగారికుంట గ్రామాల్లో గురువారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకుని, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అలాగే గత రెండేళ్లలో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. రైతాంగానికి సాగునీరు, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు బొప్పేపల్లి కాలువ అభివృద్ధి పనుల కోసం రూ.40 లక్షలు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అలాగే బొప్పేపల్లి చెరువుకు 0.1 టీఎంసీ నీటిని కేటాయించడం వల్ల భూగర్భ జలాలు పెరిగి రైతులకు ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, కొత్త బోర్ల ఏర్పాటు, సుబ్బరాయ సాగర్‌కు సాగునీటి విడుదల వంటి అభివృద్ధి పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. సింగనమల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి కుటుంబానికి భరోసా కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అన్నారు.వ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 29న గురుపౌర్ణమి పూజోత్సవానికి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆహ్వానం

- సీనియర్ కళాకారుడు పుంజ కృష్ణారావు



**పామిడి - సూర్యవాస్తవం :** స్థానిక పెన్నానది నడిబొడ్డున వెలసిన శ్రీ షిరిడి సాయి బాబా దేవాలయం సన్నిధి యందు ఈనెల 29 బుధవారమున గురు పౌర్ణమి సందర్భంగా గురుపౌర్ణమి మహోత్సవానికి సీనియర్ కళాకారుడు పాత్రికేయుడు పుంజా కృష్ణారావు గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంకి ఆహ్వాన పత్రికను అందించి గురుపూజ మహోత్సవం పాల్గొనవలసిందిగా తెలియజేశారు. 29న వేదపండితులచేత వేకువ జామున 5 గంటల నుండి సాయిబాబాకు అభిషేకాలు అర్చనలు సరళీపూజలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. బాబాకు ప్రీతికరమైన హారతుల సేవాకార్యక్రమం ప్రత్యేకంగా జరుగునని, ప్రతిఏటా మాదిరిగా 3,000 మందికి పైగా ఉదయం 11 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిన భక్తాదులందరూ తమ వంతు సహాయ సహకారాలు అందించి బాబా కృపకు పాత్రులు కావలసిందిగా కోరారు.

# టిడిపి కార్యకర్తలు అందరం కలిసికట్టుగా పని చేద్దాం

- ప్రజాదర్బార్‌లో ప్రజల నుండి వినతుల స్వీకరించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం





**పామిడి - సూర్యవాస్తవం :** గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం పామిడి ఇంచార్జ్ గుమ్మ నూరు ఈశ్వర్ పామిడి పట్టణ టీడీపీ కార్యాల యంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి వినతి పత్రా లను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లా డుతూ ప్రజలకు అందుబాటులో ఉం డేందుకు వారి సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి వినతి పత్రాలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు అదేవిధంగా ప్రజల నుండి వినతూలను స్వీకరించి వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో మాట్లాడి నేరుగా పరిష్క రించడం లేదా దీర్ఘకాలిక సమస్యలను పార్టీ కేంద్ర కార్యాలయానికి పంపడం జరుగుతుందని ఈ సందర్భం గా ఎమ్మెల్యే గుమ్మనూరు జయ రాం తెలియజేశారు. అలాగే మనమందరం కలిసికట్టుగా ఉండి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మన పార్టీ తరపున నిలబడిన అభ్యర్థులను గెలిపించుకుని గుంతకల్ నియోజకవర్గం నుండి నారా చంద్రబాబు నాయుడుకి బహుమతిగా ఇవ్వాలని అందుకోసం ప్రతి గ్రామంలో ప్రతి వార్డులో కూటమి నాయకులందరూ కలిసికట్టుగా పోరాడాలన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులందరూ పాల్గొన్నారు పామిడి పట్టణ, మండల కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పీఏబీఆర్ కుడి కాలువ గేట్ల మార్పిడి అత్యవసరం..

- వృథాగా పోతున్న నీరు 50వేల ఎకరాలకు సాగునీరు అందక అల్లాడుతున్న అన్నదాతలు



**కూడేరు - సూర్య వాస్తవం ప్రతినిధి :** ఉమ్మడి జిల్లాకు కీలకమైన పీఏబీఆర్ కుడి కాలువ గేట్లు శిథిలావస్థకు చేరడంతో వాటిని తక్షణమే మార్చాల్సిన అవసరం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కొత్త గేట్లు ఏర్పాటు చేయకపోతే 50 వేల ఎకరాల సాగుభూమి, 42 చెరువులకు నీటి సరఫరా, భూగర్భ జలాలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని ఆందో ళన వ్యక్తమవుతోంది. ఇటీవల సీడీఎస్ సీఈ విజయభాస్కర్, హెచ్చెల్సీ ఎస్ఈ సుధాకర్రావు, రాష్ట్ర మెకానికల్ ఇంజినీర్లు గేట్లను పరిశీలిం చగా.. తుప్పు పట్టడం, గుంతలు ఏర్పడటం వల్ల గేట్ల బరువు గణనీయంగా తగ్గినట్లు గుర్తించారు. మరమ్మతులు సాధ్యం కాదని, పూర్తిస్థాయిలో కొత్త గేట్లు ఏర్పాటు చేయాల్సిందేనని నివేదికలో పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న రెండు సర్వీస్, రెండు అత్యవసర గేట్ల మార్పిడికి సుమారు రూ.2 కోట్ల వ్యయం అవసరమని అధికారులు అంచనా వేస్తున్నారు. కొత్త డిజైన్, డ్రాయింగ్‌లకు రాష్ట్ర జలవనరుల శాఖ ఆమోదంతో పాటు నిధుల మంజూరు కూడా అవసరమని తెలిపారు. గతంలో రూ.29 లక్షలతో మరమ్మతులు చేపట్టాలని నిర్ణయించినప్పటికీ, గేట్ల దుస్థితి కారణంగా ఆ పనులు సాధ్యం కాలేదు. దీంతో పూర్తి గేట్ల మార్పిడికి చర్యలు ప్రారంభించిన అధికారులు, అవసరమైన అనుమతులు త్వరగా మంజూరు చేయా లని కోరుతున్నారు. అసలే ఈ సంవత్సరం వరుణ దేవుడి జాడే లేదు. మున్ముందు పరిస్థితి ఎలా ఉంటుందో అని రైతన్నలు భయపడుతున్నారు. డిసెంబరులో నీటి విడుదలకు ముందే పనులు పూర్తి చేయాలని రైతులు, ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## హంద్రీ-నీవా రెండో దశ

# కాలువ యాత్రను విజయవంతం చేయండి

- వై. విశ్వేశ్వర్ రెడ్డి పిలుపు
- తాగునీటి సమస్యలకు కీలకమైన 'హంద్రీ-నీవా సుజల స్రవంతి' ప్రాజెక్టు ప్రగతి, కాలువల పరిశీలన




**అనంతపురం/ఉరవకొండ, సూర్య వాస్తవం ప్రతినిధి :** అనంతపురం జిల్లా వైఎస్సార్సీపీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఉరవకొండ నియోజకవర్గ ఇంచార్జ్ వై విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ రాయలసీమ ప్రాజెక్టుల టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఈ నెల 19న ఉరవకొండ నియోజకవర్గ పరిధిలో నిర్వహించనున్న హంద్రీ-నీవా రెండో దశ కాలువ యాత్రను విజయవంతం చేయాలని టాస్క్ ఫోర్స్ సభ్యుడు వై. విశ్వేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ యాత్రలో రైతులు, ప్రజలు, మేధావులు, ప్రజాసంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో హంద్రీ-నీవా మొదటి దశ వెడల్పు పనులు, రెండో దశ లైనింగ్ పనుల కోసం సుమారు రూ.3,850 కోట్లు ఖర్చు చేసినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయని పేర్కొన్నారు. ఈ వ్యయంతో ప్రజలకు, రైతులకు ఎంత మేర ప్రయోజనం చేకూరిందో, పనుల్లో నాణ్యతా లోపాలు ఉన్నాయో లేదో ప్రత్యక్షంగా పరిశీలించి, అవసరమైతే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ యాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ రాష్ట్ర నాయకులు, సాంకేతిక నిపుణులు, వివిధ నియోజకవర్గాల ఇన్‌చార్జీలు, జిల్లా పార్టీ నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు పాల్గొంటారని చెప్పారు. హంద్రీ-నీవా రెండో దశ పరిధిలోని రైతులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తమ అభిప్రాయాలు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.హంద్రీ-నీవా ప్రాజెక్టు లక్ష్యం, గత 40 ఏళ్లలో వివిధ ప్రభుత్వాలు చేపట్టిన పనులు, వాటి ఫలితాలు, ప్రాజెక్టు లక్ష్యం ఎంతవరకు నెరవేరిందనే అంశాలపై ప్రజల నుంచి వాస్తవాలను సేకరిస్తామని తెలిపారు. లక్ష్యం నెరవేరకపోతే పనుల వల్ల ఎవరికీ ప్రయోజనం చేకూరుతోందనే అంశాన్ని ప్రజల ముందుకు తీసుకువస్తామని పేర్కొన్నారు. రాయలసీమతో పాటు ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లోని ప్రాజెక్టుల పరిస్థితులను అధ్యయనం చేసేందుకు టాస్క్ ఫోర్స్ అన్ని ప్రాజెక్టులను సందర్శించాలని ఈ నెల 13న నెల్లూరులో జరిగిన సమావేశంలో నిర్ణయించినట్లు తెలిపారు. ప్రాజెక్టుల వాస్తవ పరిస్థితులను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, వాటి సకాలంలో పూర్తి కోసం ఒత్తిడి తెచ్చే కార్యాచరణ చేపడతామని, భవిష్యత్తులో వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందిస్తామని వై. విశ్వేశ్వర్ రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమం లో అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, వై విశ్వేశ్వరరెడ్డి, సాకె శైలజానాథ్, వైఎస్సార్సీపీ స్పోక్స్ పర్సన్ రమణ, జిల్లా అధికార ప్రతినిధి సి పి వీరన్న వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# నువ్వు ఎవడైతే నాకేంటి..?

- రోడ్డు ప్రమాద బాధితులను కాపాడిన జర్నలిస్టుపై రూరల్ సీఐ నాగేంద్ర ఓవరాక్షన్
- సీఐపై చర్యలు తీసుకోవాలని డీఎస్పీకి ఫిర్యాదు చేసిన జర్నలిస్టు సంఘాలు



**శ్రీ సత్య సాయి బ్యూరో – సూర్య వాస్తవం :** సాధారణంగా ఎవరైనా ఆపదలో ఉన్నారంటే వారిని కాపాడటానికి ఎవరు వెనుకాడరు. ఇలాంటి సందర్భమే బుధవారం రాత్రి గాండ్లపెంట మండలం కట్టారుపల్లి క్రాస్ లో జరిగిన రోడ్డు ప్రమాద విషయంలో గాండ్లపెంట మండలంలో సూర్య దినపత్రికలో పనిచేస్తున్న బాలరాజు అనే విలేకరి రోడ్డు ప్రమాద బాధితులకు తన వంతు సహాయ సహకారాలు చేసి వారిని ప్రాణాల నుంచి కాపాడారు. అయితే ఆ సమయంలో ఆ దారిలో వెళ్లిన కదిరి రూరల్ సీఐ నాగేంద్ర ప్రమాద ఘటనను చూసి కారు ఆపారు అయితే ఆ సమయంలో రక్తపు మడుగులో ఉన్న బాధితులకు మానవత దృక్పథంతో విలేఖరి బాలరాజు వారికి చేస్తున్న సేవలను కూడా సీఐ చూడకుండా తిట్ల పురాణాన్ని అందుకున్నాడు దిక్కుతోచని విలేఖరి సార్ నేను విలేకరి ఎందుకలా మాట్లాడుతున్నారు అని చెబుతున్నా కానీ ఏమాత్రం వినకుండా నువ్వు ఎవరైతే నాకేంటి అంటూ నోటికి వచ్చిన విధంగా బండ బూతులు తిట్టినట్లు బాధిత విలేకరి తెలిపారు. సీఐ ఇలా ప్రవర్తించడంపై అక్కడున్న ప్రజలు కూడా ఆయన వ్యవహార శైలిని తీవ్రంగా ఖండిస్తున్నారు తనకు జరిగిన అన్యాయం పై న్యాయం చేయాలని గురువారం సాయంత్రం కదిరి డిఎస్పి కార్యాలయంలో జర్నలిస్టు సంఘ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు.

**పాత్రికేయుడిపై దురుసుగా ప్రవర్తించిన సీఐపై చర్యలు తీసుకోవాలి: డీఎస్పీకి జర్నలిస్టుల ఫిర్యాదు**

గాండ్లపెంట మండలం కటారుపల్లి గ్రామంలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి మానవత్వంతో సహాయం చేసిన స్థానిక పాత్రికేయుడు బాలరాజుపై కదిరి రూరల్ సీఐ నాగేంద్ర దురుసుగా ప్రవర్తించి, అవమానకరమైన పదజాలంతో మాట్లాడిన ఘటనపై జర్నలిస్టులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ ఘటనపై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు డీఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ అమృతరాజ్ మాట్లాడుతూ, ప్రమాద బాధితులకు సహాయం చేయడం నేరం కాదని, ప్రజలకు సేవ చేయడమే పాత్రికేయుల బాధ్యత అని అన్నారు. అలాంటి పాత్రికేయుడిని బూతులు తిడుతూ అవమానించడం అత్యంత ఖండనీయమని పేర్కొన్నారు. సమాజానికి ఆదర్శంగా ఉండాల్సిన పోలీసు అధికారులు ఈ విధంగా వ్యవహరించడం సిగ్గుచేటని అన్నారు. అలాగే తనకల్లు ఎస్సై దిలీప్ కుమార్ కూడా పాత్రికేయుడిపై అనుచితంగా ప్రవర్తించారని ఆరోపించారు.

బాధ్యులైన అధికారులపై తక్షణమే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతమైతే జిల్లావ్యాప్తంగా జర్నలిస్టులు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కదిరి డివిజన్ పాత్రికేయుల బృందం, గాండ్లపెంట మండల పాత్రికేయుల బృందం పాల్గొన్నారు.

# వార్డెన్లు విద్యార్థులను సొంత బిడ్డల్లా చూసుకోవాలి

- వసతి గృహాలలో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి
- ఏపీ ఫుడ్ కమిషన్ సభ్యులు ఇలక్ష్మిరెడ్డి



**కళ్యాణదుర్గం– సూర్య వాస్తవం:** వార్డన్లు వసతి గృహాలలోని విద్యార్థులను తమ సొంత బిడ్డల్లా చూసుకోవాలని ఏపీ ఫుడ్ కమిషన్ సభ్యులు లక్ష్మిరెడ్డి పేర్కొన్నారు. గురువారం, ఏపీ ఫుడ్ కమిషన్ సభ్యులు లక్ష్మిరెడ్డి కళ్యాణదుర్గంలోని ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహాన్ని, ప్రభుత్వ బాలికల వసతి గృహము కళ్యాణదుర్గం నెంబర్–2 ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఫుడ్ కమిషన్ సభ్యులు లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ...ప్రభుత్వ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక నిధులు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. వసతి గృహ సంక్షేమ అధికారులు విద్యార్థినులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించా లన్నారు. వసతి గృహాలలో టాయిలెట్లు, బాత్రూంలను ప్రతిరోజూ శుభ్రపరిచి పారిశుధ్య లోపాలు లేకుండా చూడాలని, పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుతూ పరిశుభ్రతను పాటించాలన్నారు. అనంతరం ఫుడ్ కమిషన్ సభ్యులు లక్ష్మిరెడ్డి విద్యార్థులతో మాట్లాడుతూ... ప్రతి విద్యార్థిని నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేందుకు క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగితే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చన్నారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా చదువులో ప్రతిభ కనబరచాలని విద్యార్థినిలకు సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని ఫుడ్ కమిషన్ సభ్యులు లక్ష్మిరెడ్డి రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీఎస్ఓ శోభారాణి, ఐసిడిఎస్ పిడి సాహిదా బేగం, పౌరసరఫరాల డిఎం రమేష్ రెడ్డి, సోషల్ వెల్ఫేర్ డిడి రాజేశ్వరమ్మ, బీసీ వెల్ఫేర్ డిడి కుశుబు కొఠారి, ఫుడ్ సేఫ్టీ అధికారి తస్లీమ్, తదితర అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

- కణేకల్‌లో పీడీఎస్‌యూ నిరసన ర్యాలీ
- అడ్మిషన్ ఫీజులు రద్దు చేయాలి: పీడీఎస్‌యూ డిమాండ్




**కణేకల్– సూర్య వాస్తవం:** కణేకల్ మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్ ఫీజులను రద్దు చేయాలని, విద్యా సంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. డా. బి.ఆర్. అంబేద్కర్ సర్కిల్ నుంచి ఎమ్మార్వో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లిన విద్యార్థులు అక్కడ ధర్నా నిర్వహించారు.

ఎమ్మార్వో అందుబాటులో లేకపోవడంతో ఫోన్‌లో మాట్లాడి, అనంతరం కార్యాల యంలోని అటెండర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెల ప్రసాద్ మాట్లాడుతూ, కణేకల్ మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. డిగ్రీ చదవాలంటే కళ్యాణ దుర్గం లేదా ఉరవకొండకు 40 నుంచి 45 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తోందని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా అనేక కుటుంబాలు తమ పిల్లలను ఉన్నత విద్యకు పంపించలేకపోతున్నాయని, ముఖ్యంగా ఇంటర్మీడియట్ అనంతరం పలువురు విద్యార్థినుల చదువులు మధ్యలోనే నిలిచిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కరువు ప్రాంతమైన కణేకల్‌లో పేద కుటుంబాల విద్యార్థులకు స్థానికంగానే డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడం ద్వారా ఉన్నత విద్య అందుబాటులోకి వస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్ ఫీజులను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు.( పభుత్వ జూనియర్ కళాశాలలో పెండింగ్‌లో ఉన్న కాంపౌండ్ వాల్ నిర్మాణం, పెయింటింగ్, అదనపు తరగతి గదుల ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలలు కళాశాలల్లో మౌలిక వసతుల కల్పన, ప్రతి విద్యార్థికి రాధాకృష్ణ కిట్ల పంపిణీ చేపట్టాలని కోరారు. అదేవిధంగా పీజీ విద్యార్థులకు ఇబ్బందిగా మారిన జీవో నెం.77ను రద్దు చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, తాగునీటి సౌకర్యం, మినరల్ వాటర్ ట్యాంకులు, పరిశుభ్రమైన మరుగు దొడ్లు, వాటర్ ట్యాంకుల శుభ్రత వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరిం చకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని పీడీఎస్‌యూ నాయకులు హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో పీడీఎస్‌యూ మండల అధ్యక్షుడు శ్రీకాంత్, కార్యదర్శి సురేష్, నాయకులు అజయ్, రాజేష్, జగదీశ్, నరేష్, పురుషోత్తం, కె. సురేష్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# పురాతన కాశీ విశ్వేశ్వర శివాలయంలో వరుణ యాగం

- ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ నాయకులు





**గుత్తి – సూర్యవాస్తవం :** గుత్తి పట్టణం గుంతకల్ నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు వై.వెంకట రామిరెడ్డి సూచన మేరకు గుత్తి పట్టణంలోని పురాతన కాశీ విశ్వేశ్వర శివాలయంలో గుత్తి వైసీపీ నాయకులు ఆధ్వర్యంలో వరుణ యాగం, ప్రత్యేక పూజలు కార్యక్రమం చేయడం జరిగింది. సకాలంలో వర్షాలు పడక ఇటు రైతులు, సాగుకు, తాగునీటికి తీవ్ర ఇబ్బందిపర పరిస్థితులు తలెత్త కోకుండా వర్షాల్లో సకాలం పడాలనీ ఆ కాశీ విశ్వేశ్వరుడుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొ న్న గుత్తి పట్టణ కన్వీనర్ కప్పల బండ మధు సూదన్ రెడ్డి,మాజీ కన్వీనర్ హుస్సేన్ పీరా, మాజీ జెడ్పిటిసి ప్రవీణ్ కుమార్ యాదవ్,వైసిపి రాష్ట్ర నాయకులు కోన మురళీధర్ రెడ్డి,సీ వీ రంగారెడ్డి, రాం రంగారెడ్డి, మాజీ కౌన్సిలర్లు వాల్మీకి శివరాం, రమేష్ రెడ్డి, వరద రాజులు, నాయకులు కల గట్ల రాము, మల్లికార్జున, ఉభిచర్ల, నారాయణస్వామి, ఖురెషి అన్వర్, కెఎం రంగ నాయకులు, బళ్లారి, హరినాథ్, రెడ్డిరంగప్రసాద్ రాయల్, అరుణ్,కు మార్, నెమతాబాద్, రఘునాథ్ రెడ్డి, వెల్డింగ్ అబ్దుల్,రౌఫ్ పోలీస్ అబ్దుల్, ఎల్ ఐసీ హరినాథ్ రెడ్డి, డిఎం మహ బూబ్ బాషా, జాకం దేవవారం ఇంతి యాజ్, హుసేన్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరాణిపై సమగ్ర విచారణకు డిమాండ్

- లేకపోతే కలెక్టరేట్ ఎదుట ఈ నెల 30, 31 తేదీల్లో ధర్నాకు దిగుతాం
- సీఐడీయూ, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ ప్రతినిధుల ప్రకటన



**గోరంట్ల– సూర్యవాస్తవం :** గోరంట్లలో ఐసీడీఎస్ గ్రేడ్–2 సూపర్వైజర్‌గా పనిచేస్తున్న నాగరాణి వ్యవహార శైలి, బెదిరింపులు, దౌర్జన్యాలు, అక్రమాలు, అవకతవకలు, బలవంతపు వసూళ్లపై సమగ్ర విచారణ జరపాలని సీఐటీయూ, అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ప్రతినిధులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గోరంట్లలో గురువారం నిర్వహించిన యూనియన్ సమావేశానికి సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓబులు, జిల్లా అధ్యక్షుడు కమల్ బాషా, జిల్లా నాయకులు బాబావలి, లక్ష్మీ నారాయణ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. వారితో పాటు గోరంట్ల మండలానికి చెందిన అంగన్వాడీ వర్కర్లు, ఆయాలు పాల్గొన్నారు. సమావేశం అనంతరం వారు విలేకర్లతో మాట్లాడారు. గోరంట్ల మండలంలో ఐసీడీఎస్ గ్రేడ్–2 సూపర్వైజర్ గా పని చేస్తున్న నాగరాణి ఇక్కడే అంగన్వాడీ వర్కర్ గా పని చేసి, ఆ తరువాత సూపర్వైజర్ గా ఉద్యోగం సాధించినట్లు తెలిపారు. అయితే సొంత మండలంలో ఉద్యోగం చేయకూడదన్న నిబంధనలను తుంగలో తొక్కి, తనకున్న పలుకుబడితో సొంత మండలానికి పోస్టింగ్ తెచ్చుకున్నట్లు వివరించారు. అప్పటి నుంచి తనంటే గిట్టని వర్కర్లను, ఆయాలను టార్గెట్ చేసి, వేధింపులకు గురి చేస్తోందని ఆరోపించారు. తమకొచ్చే అరకొర గౌరవ వేతనంలోనే సగం డబ్బు ఆమెకు మామూళ్ల రూపంలో సమర్పించుకోవాల్సి వస్తోందని వాపోయారు. లేకపోతే తనిఖీల పేరుతో బెదిరింపులకు గురి చేస్తోందన్నారు. ఆమె భర్త కూడా తమపై పెత్తనం చెలాయిస్తున్న అంశాలపై ఇటీవల జిల్లా జాయింట్ కలెక్టర్, ఐసీడీఎస్ పీడీకి రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ విషయం పత్రికల్లో రావడంతో తమపై పగబట్టి 'మీ అంతు చూస్తా'నంటూ బెదిరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతటితో ఆగక మరుసటి రోజు అంగన్వాడీ వర్కర్లం బీఎల్ఏ విధుల్లో ఉండగా.. తనకు అనుకూలమైన కొందరు వర్కర్లతో సంతకాలు పెట్టించుకొని ఖండన ఇచ్చినట్లు తెలిపారు. సూపర్వైజర్ వేధింపులకు గురైంది తామైతే.. తనకు అనుకూలమైన కొందరిని పిలిపించుకొని వారితో సంతకాలు చేయించుకొని తనపై వచ్చిన కథనాలు, ఆరోపణల్లో వాస్తవం లేదని తనంతట తానే పత్రిక ప్రకటన విడుదల చేయడం విడ్డూరంగా ఉందన్నారు. నాగరాణి వ్యవహారాలపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి.. నిష్పక్షపాతంగా విచారణ చేయిస్తే.. తాము ఎలా వేధింపులకు గురయ్యామో విచారణాధికారుల ఎదుట తెలియజేస్తామని బాధిత అంగన్వాడీలు తెలిపారు. లేకపోతే ఈ నెల 30, 31 తేదీల్లో కలెక్టరేట్ ఎదుట ఆందోళనకు దిగుతామని వెల్లడించారు.

# నేడు అభివృద్ధి పనులపై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష

- ముఖ్య అతిథిగా హాజరు కానున్న జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ
- సమగ్ర సమాచారంతో అధికారులు హాజరు కావాలని జెడ్పీ సీఈఓ విజయలక్ష్మి ఆదేశం



**అనంతపురం ప్రతినిధి – సూర్య వాస్తవం :** ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జెడ్పీ నిధులతో మూడేళ్లలో చేపట్టిన అభివృద్ధి పనులపై శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు జెడ్పీ సీఈఓ విజయలక్ష్మి గురువారం తెలిపారు. సమావేశానికి జెడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ ముఖ్య అతిథిగా హాజరవుతారని వివరించారు. ఉమ్మడి జిల్లాలోని పంచాయతీరాజ్, ఆర్. డబ్ల్యూ.ఎస్ అధికారులు హాజరుకావాలని ఆదేశించారు. మూడేళ్లలో మంజూరై ఇప్పటి వరకు మొదలు కాని పనుల వివరాలతో హాజరు కావాలని స్పష్టం చేశారు.

## నేడు బ్రహ్మంగారి మఠంకు రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ రాక

**- సతీష్, ఓబులేష్ కుటుంబాలను పరామర్శించనున్న చైర్మన్**



**బ్రహ్మంగారిమఠం - సూర్య వాస్తవం:** బ్రహ్మంగారిమఠం మండలంలోని మూడమాల గుండాపురం గ్రామాలకు చెందిన ఓబులేష్ సతీష్ వివాదాస్పద రీతిలో ఫిబ్రవరి మాసం లో మరణించిన నేపథ్యంలో ఆ విషయం పై ఇంకా ఎటువంటి సమాచారం లేని నేపథ్యంలో రాష్ట్ర దళిత సంఘాల నేతలు ఎమ్మార్పీఎస్ ఎంఈఎఫ్ ఎంఎస్పి నాయకులు ఆధ్వర్యంలో రాష్ట్ర ఎస్సీ కమిషనర్ జవహర్‌ను కలిసి బాధ్యత దళిత కుటుంబాలకు న్యాయం చేయాలని హత్య వెనక ఉన్న నేపథ్యాన్ని నిగ్గు తేల్చి నిజా నిజాలు వెలికి తీసి బాధ్యత కుటుంబాలకు న్యాయం చేకూర్చాలని దళిత సంఘాల కోరగా వారి విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ శుక్రవారం నాడు బ్రహ్మంగారిమఠంకు రానున్నట్లు దళిత ప్రజా సంఘాలు తెలియజేశాయి

## జాతీయ బీసీ చైతన్య సమితి మండల కమిటీ ఏర్పాటుకు సమావేశం



**బ్రహ్మంగారిమఠం - సూర్య వాస్తవం:** జాతీయ బీసీ చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బి.సి. రమణ గారి అనుమతులతో బ్రహ్మంగారిమఠం మండల బీసీ చైతన్య సమితి ఏర్పాటుకు సంబంధించి గురువారం బ్రహ్మంగారి మఠంలోని బ్రహ్మంగారి పార్క్‌లో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలోని బీసీ పెద్దలు, సామాజిక నాయకులు పాల్గొని మండల స్థాయిలో బీసీ చైతన్య సమితిని బలోపేతం చేయడం, బీసీ హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడం, యువతను చైతన్యవంతం చేయడం వంటి అంశాలపై చర్చించారు. త్వరలో మండల కమిటీని అధికారికంగా ప్రకటించి, గ్రామస్థాయిలో కమిటీల ఏర్పాటు, సభ్యత్వ నమోదు కార్యక్రమాలను చేపట్టనున్నట్లు సమావేశంలో వెల్లడించారు. ఈ సమావేశంలో మండలానికి చెందిన బీసీ పెద్దలు, వివిధ గ్రామాల ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగానికి సాగునీరు, తాగునీరు త్వరగా అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

**- "మంత్రి సత్యకుమార్ యాదవ్"**





**దొరవారిసత్రం - సూర్య వాస్తవం :** పోలవరం జాతీయ ప్రాజెక్టును నిర్దేశిత గడువు లోపు పూర్తిచేసి రాష్ట్ర రైతాంగానికి సాగునీరు సాగునీరు త్వరగా అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం అంటూ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు.ఆయన గురువారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీన్ మాధవ్ కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ -బీజేపీ వర్మ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,బీజేపీ రాష్ట్ర నాయకులతో కలిసి పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పురోగతిపై నిర్వహించిన జలవనరుల శాఖ అధికారుల సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రధాన డ్యాం,స్పిల్‌వే,అప్‌స్ట్రీమ్,డౌన్‌స్ట్రీమ్ కాఫర్ డ్యాంలు, కొత్త డయాఫ్రం వాల్,కుడి కాలువ అనుసంధాన పనులు,జంట టన్నెల్లు,జలవిద్యుత్ కేంద్రం,ప్రాజెక్టు మౌలిక వసతులు,పునరావాస కార్యక్రమాల పురోగతిపై జలవనరుల శాఖ అధికారులు సమగ్ర వివరాలను అందించారు.కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తికావడం,కుడి కాలువ అనుసంధాన పనులు తుది దశకు చేరుకోవడం,జలవిద్యుత్ కేంద్ర నిర్మాణం వేగంగా కొనసాగుతున్నట్లు అధికారులు వివరించారు.వర్షాకాలంలో కూడా ప్రత్యేక కార్యాచరణతో పనులు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని,కేంద్ర ప్రభుత్వం నుంచి అవసరమైన నిధులు అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు.పోలవరం జాతీయ ప్రాజెక్టును నిర్దేశిత గడువులో పూర్తి చేసి రాష్ట్ర రైతాంగానికి సాగునీరు,తాగునీరు,జలవిద్యుత్ ప్రయోజనాలను అందుబాటులోకి తీసుకురావడానికి కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో వేగంగా ముందుకు సాగుతున్నాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

**- అధికారులందరూ సమన్వయంతో సీఎం పర్యటనను విజయవంతం చేయాలి**
**- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, ఎస్పీ ధీరజ్ కునుబిల్లి**



**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం:** ఈనెల 18న అన్నమయ్య జిల్లా మదనపల్లిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించనున్న సందర్భంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పటిష్ట భద్రతా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి అధికారులను ఆదేశించారు. గురువారం ముఖ్యమంత్రి పర్యటనల సమన్వయకర్త పెందుర్తి వెంకటేష్, జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ



శర్మ, సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, స్థానిక ఎమ్మెల్యే షాజహాన్ భాషతో పాటు వివిధ శాఖల అధికారులతో కలిసి ముఖ్యమంత్రి పర్యటించనున్న ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా బీటీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్, వేంపల్లి గ్రామ సమీపంలోని ప్రజావేదిక, విస్టా ప్రాసెసింగ్ ఫుడ్ కంపెనీలో బయోవేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్, జలధార కార్యక్రమంలో భాగంగా చీకులబైలు--మేడిపల్లి వెంకటమ్మ చెరువు, పార్టీ క్యాడర్ సమావేశం నిర్వహించే ప్రదేశాన్ని సందర్శించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. హెలిప్యాడ్ వద్ద భద్రతను అత్యంత కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని, హెలిప్యాడ్ నుంచి వివిధ కార్యక్రమాల వేదికల వరకు సీఎం ప్రయాణించే మార్గమంతా ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించేందుకు సంబంధిత శాఖల సిబ్బందిని ప్రత్యేకంగా నియమించాలని ఆదేశించారు. ప్రజావేదిక వద్ద ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాటు, బ్యారికేడింగ్, వాహనాల పార్కింగ్, తాగునీటి సౌకర్యం, తాత్కాలిక మరుగుదొడ్లు, అగ్నిమాపక వాహనం, వైద్య సదుపాయాలు, విద్యుత్, పారిశుధ్య ఏర్పాట్లను ముందస్తుగా సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎటువంటి అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా పనిచేసి పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్, ఎస్పీ స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో అడిషనల్ ఎస్పీ వెంకటాద్రి, ఆర్డీఓ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

**- ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి**
**- సీతమ్మతండా గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఆకస్మిక తనిఖీ**





**డోన్ -సూర్య వాస్తవం :**
డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి గురువారం ప్యాపిలి మండలంలోని సీతమ్మతండా గ్రామంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి పాఠశాలలోని పరిస్థితులను పరిశీలించారు. తనిఖీ సందర్భంగా విద్యార్థులకు భోజనం ఆలస్యంగా అందుతున్న విషయాన్ని గమనించిన ఎమ్మెల్యే తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు విద్యార్థులకు నిర్ణీత సమయానికి భోజనం అందించడం సంబంధిత సిబ్బంది బాధ్యత అని పేర్కొంటూ చిన్నారుల సంక్షేమం విషయంలో నిర్లక్ష్యం ఏమాత్రం సహించబోమని స్పష్టం చేశారు. విద్యార్థులకు సమయానికి ఆహారం అందించడంలో నిర్లక్ష్యం ఎందుకు జరుగుతోంది? ప్రభుత్వం జీతాలు చెల్లిస్తున్నది విద్యార్థులకు మెరుగైన సేవలు అందించడానికే. ఇలాంటి జాప్యాలు పునరావృతం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలి అని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.అలాగే పాఠశాలలో భోజన నాణ్యత, వసతి సౌకర్యాలు, తాగునీటి సదుపాయం, పరిశుభ్రత మరియు విద్యార్థుల సంక్షేమ కార్యక్రమాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు

.ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎలాంటి రాజీ పడబోమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# ప్రాణాలకు ముప్పుగా మారిన పెన్నేపల్లి సర్వీస్ రోడ్డు

**- మరమ్మతుల పేరిట తవ్విన గుంటలో బైక్ బోల్తా.. యువకుడికి తీవ్ర గాయాలు**
**- పనులు నత్తనడకన.. వెంటనే పూర్తి చేయాలని స్థానికుల ఆగ్రహం**

**పెళ్లకూరు- సూర్య వాస్తవం**

పెళ్లకూరు మండలంలోని పెన్నేపల్లి జాతీయ రహదారి-71 సర్వీస్ రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారింది. మరమ్మతుల పేరుతో తవ్విన గుంటలను సకాలంలో పూడ్చకపోవడం, పనులు మధ్యలోనే నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గురువారం ఇదే నిర్లక్ష్యం మరో ప్రమాదానికి కారణమై, ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడిన ఘటన చోటుచేసుకుంది. మండలంలోని బంగారంపేట గ్రామానికి చెందిన జాయి పద్మనాభం వ్యక్తిగత పనుల నిమిత్తం నాయుడుపేటకు వెళ్లి, తిరిగి తన గ్రామానికి బైక్‌పై వస్తుండగా పెన్నేపల్లి సర్వీస్ రోడ్డులో ప్రమాదానికి గురయ్యాడు. గత కొన్ని రోజులుగా రహదారిని మరమ్మతుల కోసం తవ్వి వదిలేయడంతో పాటు, వాహనాలు వెళ్లేందుకు మనిషి నడవగలిగేంత మాత్రమే దారి ఉండటంతో బైక్ అదుపుతప్పి గుంటలో పడిపోయింది. ఈ ప్రమాదంలో పద్మనాభానికి తీవ్ర రక్తగాయాలు కావడంతో అక్కడి స్థానికులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అత్యవసర సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని ప్రాథమిక చికిత్స అందించి, అనంతరం నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన చికిత్స పొందుతున్నట్లు సమాచారం.



**అధికారుల నిర్లక్ష్యమే ప్రమాదాలకు కారణమా?**

సర్వీస్ రోడ్డును తవ్విన తర్వాత తగిన హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం, రాత్రివేళల్లో ప్రమాద సూచికలు లేకపోవడం, పనులను త్వరితగతిన పూర్తి చేయకపోవడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే విధంగా పనులను మధ్యలో నిలిపివేయడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలి**

పెన్నేపల్లి సర్వీస్ రోడ్డుపై పెండింగ్‌లో ఉన్న మరమ్మతు పనులను హైవే అధికారులు వెంటనే యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి, ప్రమాదకరంగా ఉన్న గుంటలను పూడ్చడంతో పాటు హెచ్చరిక బోర్డులు, రక్షణ ఏర్పాట్లు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. రోజూ వందలాది మంది ఈ మార్గంలో ప్రయాణిస్తున్న నేపథ్యంలో మరో ప్రమాదం జరగకముందే అధికారులు స్పందించి ప్రజలకు సురక్షిత రాకపోకలు కల్పించాలని కోరుతున్నారు.



# ప్రభాస్ ఫౌజీ డిసెంబర్ 3న లాక్

## రిలీజ్ డేట్‌తో పాటు పోస్టర్ విడుదల

ప్రభాస్ హీరోగా వస్తోన్న ఫౌజీ రిలీజ్ డేట్ ఫిక్స్ అయ్యింది. హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'ఫౌజీ' సినిమా కోసం ప్రభాస్ అభిమానులతో పాటు సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా టీమ్ వారికి అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చింది. ఈ చిత్ర విడుదల తేదీ ప్రకటించింది. డిసెంబర్ 3న 'ఫౌజీ' విడుదల కానున్నట్లు తెలుపుతూ ఓ కొత్త పోస్టర్ పంచుకుంది. 'అజ్ఞాతపర్వం ముగిసింది.. ఇక తిరుగుబాటు మొదలైంది..' అంటూ పంచుకున్న ఆ పోస్టర్‌లో '1932 నుంచి మోస్ట్ వాంటెడ్ జాబితాలో ఉన్నాడు' అని రాసి ఉన్న స్టాంప్ ఆకట్టుకుంటోంది. ఇందులో ప్రభాస్ మునుపెన్నడూ చూడని లుక్‌లో కన్పించాడు. యుద్ధంలో ఒంటి నిండా రక్తంతో, తుపాకీపై చేయి పెట్టి కూర్చొని ఉన్న పోస్టర్ సినిమాపై ఆసక్తిని పెంచేలా ఉంది. ప్రభాస్‌కు జోడీగా ఇమాన్వి నటిస్తోంది. మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రస్తుతం దీని షూటింగ్ చివరి దశలో ఉంది. 75 శాతం షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రంలో మరో మూడు యాక్షన్ ఘట్టాలతో పాటు కొన్ని కీలక సన్నివేశాలు తెరకెక్కించాల్సి ఉంది. ఇక ఈ సినిమా నుంచి త్వరలోనే ఓ లిరికల్ సాంగ్‌ను కూడా విడుదల చేసేందుకు సన్నాహాలు




చేస్తున్నట్లు సమాచారం. 'సీతారామం' తర్వాత ఫౌజీ కథను రాయడానికే సుమారు ఏడాదికి పైగా సమయం పట్టిందని గతంలో హను రాఘవపూడి తెలిపారు. ప్రేక్షకులు తప్పకుండా సర్‌ప్రైజ్ ఫీలవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ప్రభాస్ ఫౌజీ డిసెంబర్ 3న లాక్ రిలీజ్ డేట్‌తో పాటు పోస్టర్ విడుదలప్రభాస్ హీరోగా వస్తోన్న ఫౌజీ రిలీజ్ డేట్ ఫిక్స్ అయ్యింది. హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'ఫౌజీ' సినిమా కోసం ప్రభాస్ అభిమానులతో పాటు సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా టీమ్ వారికి అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చింది. ఈ చిత్ర విడుదల తేదీ ప్రకటించింది. డిసెంబర్ 3న 'ఫౌజీ' విడుదల కానున్నట్లు తెలుపుతూ ఓ కొత్త పోస్టర్ పంచుకుంది. 'అజ్ఞాతపర్వం ముగిసింది.. ఇక తిరుగుబాటు మొదలైంది..' అంటూ పంచుకున్న ఆ పోస్టర్‌లో '1932 నుంచి మోస్ట్ వాంటెడ్ జాబితాలో ఉన్నాడు' అని రాసి ఉన్న స్టాంప్ ఆకట్టుకుంటోంది. ఇందులో ప్రభాస్ మునుపెన్నడూ చూడని లుక్‌లో కన్పించాడు. యుద్ధంలో ఒంటి నిండా రక్తంతో, తుపాకీపై చేయి పెట్టి కూర్చొని ఉన్న పోస్టర్ సినిమాపై ఆసక్తిని పెంచేలా ఉంది. ప్రభాస్‌కు జోడీగా ఇమాన్వి నటిస్తోంది. మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రస్తుతం దీని షూటింగ్ చివరి దశలో ఉంది. 75 శాతం షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రంలో మరో మూడు యాక్షన్ ఘట్టాలతో పాటు కొన్ని కీలక సన్నివేశాలు తెరకెక్కించాల్సి ఉంది. ఇక ఈ సినిమా నుంచి త్వరలోనే ఓ లిరికల్ సాంగ్‌ను కూడా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. 'సీతారామం' తర్వాత ఫౌజీ కథను రాయడానికే సుమారు ఏడాదికి పైగా సమయం పట్టిందని గతంలో హను రాఘవపూడి తెలిపారు. ప్రేక్షకులు తప్పకుండా సర్‌ప్రైజ్ ఫీలవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## నా ఫోటోలు తీయకండి ప్లీజ్: మౌనీరాయ్

బాలీవుడ్ నటి మౌనీరాయ్ ఇటీవల ముంబయిలో ఫొటోగ్రాఫర్లపై అసహనం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. రెస్టారంట్ నుంచి బయటకు వచ్చి కారు ఎక్కిన తర్వాత కూడా ఆమెను కారు అద్దంలో నుంచి కెమెరామెన్‌లు క్లిక్ చేశారు. దీంతో మౌనీరాయ్ వాళ్లను వారించారు. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నెటిజన్లు విమర్శలు



కురిపించారు. దీనిపై తాజాగా ఆమె వివరణ ఇస్తూ పోస్ట్ పెట్టారు. 'నాకు ఫొటోగ్రాఫర్లంటే చాలా గౌరవం ఉంది. కానీ, దయచేసి నన్ను ఫొటోలు తీయకండి. నేను చాలా రోజుల నుంచి మిమ్మల్ని పిలవడం లేదు. ఇకపై కూడా పిలవను. నాకోసం ఎప్పుడూ రాకండి. మీపై గౌరవంతోనే ఈ మాటలు చెబుతున్నా' అని నటి పేర్కొన్నారు. అయితే, కొద్దిసేపటికే ఆమె ఈ పోస్ట్‌ను డిలీట్ చేసినప్పటికీ.. ఆ స్క్రీన్‌షాట్‌లు వైరల్ అయ్యాయి.

కొందరు ఆమెను ట్రోల్ చేస్తుండగా.. సెలబ్రిటీలకు కూడా వ్యక్తిగత గోప్యత ఉంటుందని మరికొందరు నెటిజన్లు నటికి మద్దతుగా నిలుస్తున్నారు. ప్రస్తుతం మౌనీ రాయ్ 'విశ్వంభర'లో ఓ ప్రత్యేకపాటతో అలరించనున్నారు. ఇందులో చిరు సరసన స్పెషల్ సాంగ్ చేశారు. దీంతో పాటు భండార్కర్ దర్శకత్వంలో రాబోతున్న 'ది వైవ్స్' చిత్రంలో నటిస్తున్నారు.




## ఆగస్ట్ 15న రానున్న హుషారు పిట్టలు

అన్షు, వాసవి గణెలిషన్ కాంబోలో రూపొందుతోన్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'హుషారు పిట్టలు'. పద్మ అమ్మ, బీవీజీ స్టూడియోస్ సమర్పణలో రుద్రక్రాంతి పిక్చర్స్ పతాకంపై వెంకట్ యాదవ్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి బిక్షు దర్శకుడు. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థలు ఏషియన్ సురేష్ ఫిలింస్ సంస్థలు విడుదల చేస్తున్నాయి. ఆగస్టు 15న ఈ చిత్రాన్ని థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. ఇటీవల విడుదల చేసిన ఈ చిత్రం టీజర్‌కు అనూహ్యమైన స్పందన వచ్చింది. కాగా తాజా ఈ చిత్రం నుంచి టోంగా టోంగా అనే ఓ హుషారు గీతాన్ని బుధవారం విడుదల చేశారు. చరణ్ అర్జున్ సంగీత దర్శకత్వంలో ఎస్.ఎస్.చిరంజన్ సాహిత్యంతో, మెయిన్ కొరియోగ్రఫీతో ఈ పాట తెరకెక్కింది.దర్శకుడు బిక్షు మాట్లాడుతూ..

ఈ సినిమా టీజర్ తరువాత నన్ను అందరూ సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తూ తిట్టడం స్టార్ట్ చేసి నన్ను పాపులర్ చేశారు. అందరూ ఏదోదో ఊహించుకున్నారు. ఈ సినిమా విడుదల తరువాత సినిమా చూసి అందరూ మీరు సోషల్ మీడియాలో చేసిన నెగెటివ్ కామెంట్స్ వెనక్కి తీసుకుంటారు. అయితే ఇదే సినిమాను ఏ తమిళంలో, మలయాళంలో తీసి టీజర్‌ను విడుదల చేస్తే అందరూ ప్రశంసించేవారు. కానీ తెలుగు వాళ్లు మనకు చిన్న చూపు. తెలుగులో హుషార్ పిట్టలు ట్రెండ్ సృష్టించబోతుంది. విడుదల తరువాత ఇతర భాషల్లో ఈ తెలుగు సినిమా గురించి మాట్లాడుకుంటారు. పుట్ట చిట్టి పాత్రకు వాసవి ప్రాణం పోసింది. అందుకే ఆమె కాళ్లు మొక్కుతున్నాను. ఈ రోజు మా కాన్ఫిడెంట్‌కు కారణం ఏమిటో ఈ సినిమా విడుదల తరువాత అందరికి తెలుస్తుంది' అన్నారు. హీరో అన్షు మాట్లాడుతూ.. నా ఫేవరెట్ సింగర్ మంగ్లీ నా సినిమాలో పాట పాటడం ఆనందంగా ఉంది. ఈ పాటకు మంచి ట్యూన్‌ను చరణ్ అర్జున్ అందించారు. ఈ రోజు నా ఆత్మవిశ్వాసానికి కారణం దర్శకుడు బిక్షు, నిర్మాత వెంకట్. టీజర్ విడుదల చేశాం. చాలా వైరల్ అయ్యింది. టీజర్ చూసి అందరూ మిస్ అండర్ స్టాండింగ్ చేసుకున్నారు. సినిమా చూసిన తరువాత అందరి ఆలోచన మారిపోతుంది. సినిమాలో అసలైన మ్యాటర్ సినిమాలో ఉంది. నా సినిమాలో ఉన్న కంటెంట్ నాతో ఇంత కాన్ఫిడెన్స్‌ను ఇచ్చింది' అన్నారు. హీరోయిన్ వాసవి గణెలిషన్ మాట్లాడుతూ.. దర్శకుడు, నిర్మాత సజేషన్‌తో ఈ సినిమా చేశాను. సురేష్ ప్రొడక్షన్స్, బెక్కెం వేణుగోపాల్ సహకారంతో ఈ సినిమా స్టాం÷-రగ్ అయ్యింది. టోంగా.,. టోంగా పాట అందరికి నచ్చుతుంది. ఈ సినిమా టీజర్‌తో నాకు చాలా నెగెటివ్ కామెంట్స్ పెట్టారు. అయితే వాసవి గణెలిషన్ వేరు? పుట్ట చిట్టి వేరు.. ఎవ్వరూ ఏమనుకున్నా సినిమా చూసిన తరువాత మీరు కూడా అర్థం చేసుకుంటారని అనుకుంటున్నాను' అన్నారు.



# గెలిచి..నిలిచిన ఇంగ్లండ్

- గెలిచి..నిలిచిన ఇంగ్లండ్
- రూట్ 99 నాటౌట్
- 4 వికెట్ల తేడాతో భారత్ ఓటమి
- శ్రేయాస్, విరాట్ అర్ధసెంచరీలు వృధా



కార్డిఫ్: మూడు వన్డేల సిర?సలో ఆశలు సజీవంగా ఉండాలంటే గెలిచి తీరాల్సిన మ్యాచ్‌లో ఇంగ్లండ్ అదరగొట్టింది. వెటరన్ జో రూట్ (99 నాటౌట్) తన అద్భుత ఫామ్‌ను కొనసాగిస్తూ సెంచరీ ముంగిట నిలిచాడు. దీంతో గురువారం భారత్‌తో జరిగిన రెండో వన్డేలో 4 వికెట్ల తేడా తో నెగ్గిన ఇంగ్లండ్ ఈ సిర?సలోనూ 1-1తో సమంగా నిలిచింది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన భారత్ 44 ఓవర్లలో 233 పరుగులకు ఆలౌటైంది. శ్రేయాస్ (66), విరాట్ (65), గిల్ (31) రాణించారు. ఛేదనలో ఇంగ్లండ్ 44.1 ఓవర్లలో 6 వికెట్లకు 235 రన్స్ చేసి గెలిచింది. 8 పరుగులకే 2 వికెట్లు కోల్పోయిన జట్టును రూట్ ఆదుకున్నాడు. ఆరో వికెట్‌కు జాక్ (30)తో కలిసి 72 రన్స్ జోడించాడు. కర్రాన్ (26), అట్కిన్సన్ (23 నాటౌట్) సహకరించారు. బ్రార్‌కు 2 వికె ట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా రూట్ నిలిచాడు.మిడిలార్డర్ తడబాటు: టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్ ఇన్నింగ్స్‌లో శ్రేయాస్, విరాట్ హాఫ్ సెంచరీలతో ఆకట్టుకున్నారు. కానీ మిడిలార్డర్ నుంచి సహకారం లభించకపోవడంతో భారత్ ఓ మాదిరి స్కోరుకే పరిమితమైంది. ఓపెనర్లు గిల్, రోహిత్ (26) తొలి వికెట్‌కు 44 పరుగులు జోడించారు. అనంతరం రోహిత్-విరాట్ జోడీ ఇంగ్లండ్ బౌలర్లను దీటుగా ఎదుర్కొంది. బంతికో పరుగు చొప్పున వీరు రెండో వికెట్‌కు 60 పరుగులు జతచేశారు. జాక్స్ 18వ ఓవర్‌లో రోహిత్‌ను అవుట్ చేయగా, ఇషాన్ (1) విఫలమయ్యాడు. విరాట్-శ్రేయాస్ మాత్రం ఎలాంటి ఇబ్బందీ లేకుండా




ముందుకు సాగారు. అయితే 32వ ఓవర్‌లో విరాట్‌ను ఆర్చర్ అవుట్ చేయడంతో నాలుగో వికెట్‌కు 67 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఈ దశలో బుమ్రా 43వ ఓవర్‌లో 4,4,4,6తో 18 రన్స్ రాబట్టి కాస్త జోష్ నింపాడు. అట్కిన్సన్ 44వ ఓవర్‌లో చివరి రెండు వికెట్లు తీయడంతో భారత్ ఇన్నింగ్స్ ముగిసింది.

స్కోరుబోర్డు: భారత్: రోహిత్ (సి) బట్లర్ (బి) జాక్స్ 26, గిల్ (సి) డకెట్ (బి) అట్కిన్సన్ 31, విరాట్ (సి) రషీద్ (బి) ఆర్చర్ 65, ఇషాన్ (సి అండ్ బి) కర్రాన్ 1, శ్రేయాస్ (సి) బట్లర్ (బి) అట్కిన్సన్ 66, సుందర్ (సి) బట్లర్ (బి) సకీబ్ 2, అక్షర్ (సి) బట్లర్ (బి) ఆర్చర్ 1, దూబే (సి అండ్ బి) ఆర్చర్ 0, బ్రార్ (సి) అట్కిన్సన్ (బి) సకీబ్ 7, బుమ్రా (నాటౌట్) 20, ప్రసిద్ధ్ (బి) అట్కిన్సన్ 0; ఎక్స్‌ట్రాలు: 14; మొత్తం: 44 ఓవర్లలో 233 ఆలౌట్. వికెట్ల పతనం: 1-44, 2-104, 3-111, 4-178, 5-181, 6-193, 7-193, 8-210, 9-233, 10-233; బౌలింగ్: ఆర్చర్ 10-0-47-3, సకీబ్ 9-1-52-2, అట్కిన్సన్ 9-1-50-3, రషీద్ 5-0-34-0, కర్రాన్ 6-1-23-1, జాక్స్ 5-0-21-1.

ఇంగ్లండ్: డకెట్ (సి) ఇషాన్ (బి) బుమ్రా 0, బెథెల్ (సి) ఇషాన్ (బి) ప్రసిద్ధ్ 4, రూట్ (నాటౌట్) 99, బ్రూక్ (సి) ఇషాన్ (బి) బ్రార్ 16, కర్రాన్ (సి) ఇషాన్ (బి) దూబే 26, బట్లర్ (బి) అక్షర్ 17, జాక్స్ (సి) కోహ్లీ (బి) బ్రార్ 30, అట్కిన్సన్ (నాటౌట్) 23 ; ఎక్స్‌ట్రాలు : 20 ; మొత్తం 44.1 ఓవర్లలో 235/6 ; వికెట్లపతనం : 1-0, 2-8, 3-53, 4-94, 5-125, 6-197 ; బౌలింగ్: బుమ్రా 10-0-45-1, ప్రసిద్ధ్ 9.1-1-52-1, బ్రార్ 10-0-67-2, శివమ్ దూబే 6-0-32-1, అక్షర్ 9-1-35-1.

## ఫుట్‌బాల్ ప్రపంచకప్‌లో మెస్సీ సరికొత్త రికార్డులు



హైదరాబాద్ : అర్జెంటీనా కెప్టెన్ లియోనెల్ మెస్సీ ఫిఫా ప్రపంచకప్ నాకౌట్ మ్యాచ్‌ల్లో 10 గోల్స్‌కు అసిస్ట్‌లు నమోదుచేసిన తొలి ఆటగాడిగా రికార్డు నెలకొల్పారు. దీంతో అతని మొత్తం అసిస్ట్‌ల సంఖ్య 12కు చేరింది. ఇంగ్లాండ్‌పై అర్జెంటీనా సాధించిన ఫిఫా ప్రపంచకప్ 2026 సెమీఫైనల్ విజయంలో రెండు అసిస్ట్‌లు అందించడంతో మెస్సీ ఈ మైలురాయిని చేరుకొన్నాడు. 1966 నుంచి ప్రపంచకప్ చరిత్రలో మరే ఇతర ఆటగాడు 8 కంటే ఎక్కువ అసిస్ట్‌లు చేయలేదు.

## సరికొత్తగా వన్డే వరల్డ్‌కప్

- కొత్తగా సూపర్ సిరీస్, సూపర్ సెవన్ అంచెలు
- 2027 ప్రపంచకప్ నుంచే ఈ ఫార్ములా అమలు

**లండన్ (ఇంగ్లాండ్) :** ఐసీసీ వన్డే వరల్డ్‌కప్‌లో సరికొత్త ప్రయోగాలు రానున్నాయి. 10 జట్లతో కూడిన వన్డే ప్రపంచకప్‌లో ఇక నుంచి 14 జట్లు పోటీపడనుండగా.. ఫైనల్‌కు చేరుకునేందుకు పోటీ అంచెలు పెరిగాయి. కొత్తగా సూపర్ సిరీస్, సూపర్ సెవెన్ దశలను ప్రవేశపెట్టారు. దీని ప్రకారం 12, 13, 14వ స్థానల్లో నిలిచిన జట్లు తొలుత సూపర్ సిరీస్‌లో పోటీపడతాయి. అగ్రస్థానంలో నిలిచిన జట్టు తర్వాతి రౌండ్‌కు అర్హత సాధిస్తుంది. రెండో అంచెలో 12 జట్లు ఆరేసి జట్లుగా గ్రూప్‌లుగా ఆడతాయి. గ్రూప్ దశలో టాప్-3లో నిలిచిన జట్లు ముందంజ వేస్తాయి. రెండు గ్రూప్‌ల్లో మెరుగైన నాల్గో స్థానంలో నిలిచిన జట్టు సైతం ముందంజ వేస్తుంది. ఈ ఏడు జట్లు సూపర్ సెవెన్‌లో రౌండ్ రాబిన్ పద్ధతిలో తలపడతాయి. సూపర్ సెవెన్‌లో టాప్-4లో నిలిచిన జట్లు సెమీఫైనల్స్‌కు చేరుకోనున్నాయి. ఇటీవల జరిగిన ఐసీసీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. అయితే, కొత్త రూల్స్, అంచెలు ప్రపంచకప్‌ను ఓ ప్రహసనంగా మార్చివేస్తాయా? లేదంటే విజేతను తేల్చేందుకు అభిమానులకు మరింత కిక్ అందిస్తుందా? వేచి చూడాలి.



# సమర్థ నాయకత్వంతోనే ప్రపంచ శాంతి

## - ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం సంచాలకుడు ఆచార్య మాడభూషి సంపత్ కుమార్



**నెల్లూరు- సూర్య వాస్తవం:** సమర్థ నాయకత్వంతోనే ప్రపంచశాంతి సాధ్యమవుతుందని ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం సంచాలకులు ఆచార్య మాడభూషి సంపత్ కుమార్ పేర్కొన్నారు. విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి డాక్టర్ జల్లి విద్యాధరరావు, సరికొండ నరసింహరాజు సంపాదకత్వంలో 341 మంది కవులు రాసిన కవితల పుస్తకం 'యుద్ధం- శాంతి' ఆవిష్కరణ కార్యక్రమం గురువారం వెంకటాచలం మండలంలోని సరస్వతీ నగర్ లో ఉన్న ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం సంచాలకులు ఆచార్య మాడభూషి సంపత్ కుమార్ మాట్లాడుతూ యుద్ధం భవిష్యత్తు వినాశనానికి కారణమని, ఇది చిన్నారుల జీవితాలను నాశనం చేస్తుందని పేర్కొన్నారు. ప్రముఖ కవి, కళారత్న చిన్ని నారాయణరావు, ప్రముఖ సాహితీ విమర్శకులు టేకుమళ్ళ వెంకటప్పయ్య మాట్లాడుతూ యుద్ధం లోకానికి వినాశనాన్ని కలిగిస్తే... శాంతి రేపటి తరానికి వెలుగునిస్తుందని అన్నారు. కవుల హృదయం ప్రపంచ శాంతిని ఆకాంక్షిస్తుందని ఉద్ఘాటించారు. ప్రముఖ రచయిత్రి గోవిందరాజు సుభద్రాదేవి మాట్లాడుతూ సమాజానికి హితాన్ని కలిగించేదే సాహిత్యమని, మనిషి అత్యున్నతంగా ఎదగాలంటే నిరంతరం సమస్యలతో యుద్ధం చేయాలని అన్నారు. సాహిత్యం ద్వారానే ప్రపంచ శాంతి సాధ్యమని పేర్కొన్నారు. 'యుద్ధం - శాంతి' పుస్తక సంపాదకులు జల్లి విద్యాధరరావు మాట్లాడుతూ ప్రపంచ శాంతిని నెలకొల్పాలంటే ప్రతి ఒక్కరూ మానవత్వంతో మెలగాలని సూచించారు. యుద్ధోన్మాదులకు వ్యతిరేకంగా ఈ కవిత్వాన్ని సృజించామని పేర్కొన్నారు. యుద్ధంలో హీరోలు ఉండరని, ఇద్దరూ విలన్లే అని కవులు ఈ గ్రంథంలో పేర్కొన్నారని తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ రచయిత అవ్వారు శ్రీధర్ బాబు, రచయిత్రి పార్లపల్లి నాగేశ్వరమ్మ, ఆదినారాయణరెడ్డి, దయాకర్ రెడ్డి, ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం విద్యాత్మక సిబ్బంది, రచయితలు, సాహిత్యాభిలాషులు, పరిశోధకులు, విద్యార్థులు విశేషంగా పాల్గొన్నారు.

## వాతావరణ మార్పులను ఎదుర్కొనే జీవనోపాధులపై మహిళలకు శిక్షణ



**దొరవారిసత్రం - సూర్య వాస్తవం :** గ్రీన్ క్లైమేట్ ఫండ్(జీసీఫ్) --ఈసీఆర్ఐసీసీ(ఎక్రిక్)ప్రాజెక్టు ఆధ్వర్యంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) మత్స్యశాఖ సంయుక్తంగా దొరవారిసత్రం ఎంపీడీవో కార్యాల యంలో మహిళా లబ్ధిదారులకు విలువ గొలుసు బలోపేతం, మార్కెట్ అనుసంధానం ద్వారా వాతావరణ అనుకూల జీవనోపాధులు, వ్యాపారాల అభివృద్ధి అంశంపై ఒకరోజు సామర్థ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి డీఆర్డీఏ తిరుపతి అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ డా.పి. ప్రభావతి అధ్యక్షత వహించారు.వాతావరణ మార్పులకు అనుగుణంగా మహిళలు స్థిరమైన ఆదాయ వనరులను అభివృద్ధి చేసుకునేలా సముద్రపు పాచి (సీవీడ్) సాగు మరియు అలంకార చేపల పెంపకం (ఆర్నమెంటల్ ఫిషరీస్ )పై సాంకేతిక అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు పరిధిలోని 60 మంది మహిళా లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా.పి.ప్రభావతి మాట్లాడుతూ సముద్ర ఆధారిత జీవనోపాధులు మహిళల ఆర్థిక సాధికారతకు దోహదపడటమే కాకుండా వాతావరణ మార్పుల ప్రభావాన్ని ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. సముద్రపు పాచి సాగు, అలంకార చేపల పెంపకం వంటి వినూత్న జీవనోపాధులను మహిళలు స్వీకరించి కుటుంబ ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు.

దొరవారిసత్రం వైస్ ఎంపీపీ డి.గోపాల్ రెడ్డి ఎంపీడీవో కె.గోవర్ధన్ నెలపట్టు పక్షుల అభయారణ్యం ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ బాలయ్య, మత్స్యశాఖ అధికారులు,జిల్లా ప్రాజెక్టు మేనేజర్ (లైవ్లీహుడ్స్) టి.వెంకటేశులు సెర్ప్ ఏపీఎం ఎం. మునిరాజప్ప జీసీఎఫ్-ఈసీఆర్ఐసీసీ జిల్లా సమన్వయ అధికారి డా.ఎన్.జస్వంత్ పాల్గొన్నారు. సీసీలు,వీఓఏలు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.

శిక్షణలో సముద్ర ఆధారిత జీవనోపాధుల ఆధునిక పద్ధతులు, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ, మార్కెట్ అవకాశాలు, వ్యాపార అభివృద్ధి, విలువ గొలుసు బలోపేతం వంటి అంశాలపై నిపుణులు అవగాహన కల్పించారు.మహిళలు సందేహాలను నివృత్తి చేసు కుంటూ శిక్షణలో చురుకుగా పాల్గొన్నారు.

## పోలవరం అభివృద్ధి సహకారం అందేలా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

### - మంత్రి సత్యకుమార్



**దొరవారిసత్రం - సూర్య వాస్తవం :** పోలవరం పరిసరాలను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన సహకారం అందేలా కేంద్ర ప్రభుత్వం, బిజెపి జాతీయ నాయకత్వం దృష్టికి తీసుకెళ్తామని, ఆంధ్రరాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు ఆయన గురువారం,పోలవరం ప్రాజెక్టును సందర్శించి లెఫ్ట్ కెనాల్, టన్నెల్స్, ప్రధాన డ్యాం,కొత్త డయాఫ్రం వాల్, కాఫర్ డ్యాం,తుది దశలో ఉన్న జలవిద్యుత్ కేంద్ర నిర్మాణ పనులను పరిశీలించాము. జలవనరుల శాఖ అధికారులతో నిర్మాణ పురోగతిని సమీక్షించాము. పోలవరం జాతీయ ప్రాజెక్టు పూర్తయ్యే వరకు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుంది. ఇప్పటివరకు రూ.23,470 కోట్లకు పైగా నిధులు విడుదల చేసింది.ఈ ఏడాది రూ.3,835 కోట్లను బడ్జెట్‌లో కేటాయించింది. దీంతో కేంద్రం ఇచ్చే మొత్తం రూ.27,305 కోట్లకు చేరుతుంది. మిగిలిన పనుల పూర్తికి అవసరమైన నిధులు సమకూర్చేందుకు కూడా కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుంది. పోలవరం పూర్తయితే గోదావరి జిల్లాలతో పాటు శ్రీశైలం జలాశయం నుంచి కృష్ణా జలాలను రాయలసీమకు మరింత సమర్థంగా తరలించే అవకాశం ఏర్పడి,దశాబ్దాలుగా కరవును ఎదుర్కొంటున్న రాయలసీమకు శాశ్వత నీటి భద్రత లభిస్తుంది. పోలవరం పరిసరాలను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు అవసర మైన సహకారం అందేలా కేంద్ర ప్రభుత్వం, బీజేపీ జాతీయ నాయకత్వం దృష్టికి తీసుకెళ్తాము. రాష్ట్ర అభివృద్ధికి కీలకమైన పోలవరం ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేయడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సమ న్వయంతో ముందుకు సాగుతున్నాయని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు.

## కళాకారులకు ఎల్లప్పుడూ అండగా ముందుండే ప్రభుత్వం టీడీపీ ప్రభుత్వం

### - వై.నాగేశ్వరరావు యాదవ్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డీసీఎంఎస్ చైర్మన్



**కర్నూల్ -సూర్య వాస్తవం:** కర్నూలులో జాతీయ స్థాయి కళాకారుల ఆత్మీయ సమావేశంగురువారం నిర్వహించడం జరిగింది ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథులుగావై. నాగేశ్వరరావు యాదవ్ అధ్యక్షులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఛైర్మన్ డిసిఎంఎస్ చైర్మన్ హనుమంత్ రాయ్ చౌదరి అధ్యక్షులు కల్లాప్రియ తిరుపాలు దస్తగిరి షఫీ ఉల్లా రమణాచారి డిఎస్పి భాష వివిధ కళా రంగంలో నిష్ణాతులైన కళాకారులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వై.నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ కళలకు ఎప్పుడు భారతదేశంలో ముఖ్యంగా నందమూరి రామారావు ముఖ్యమంత్రిగా ఎన్నికైనప్పటి నుంచి కళాకారులను గుర్తించడం జరిగింది వారిని అన్ని విధాల ఆదుకోవడం జరిగింది. అలాగే ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డప్పు కళాకారులకు పించను మంజూరు చేసి వారిని ఆర్థికంగా ఆదుకోవడం జరుగుతుంది. యువ నాయకుడు నారా లోకేష్ గాని నాన్నగారి జాడలో నడుస్తున్న నందమూరి బాలకృష్ణ కానీ కళాకారులను ఆదరించడంలో ఎల్లప్పుడూ ముందుంటారని ఈ సందర్భంగా తెలియజేశారు అనంతరం ముఖ్య అతిథులుగా హాజరైన వివిధ కళా రంగాలలో నిష్ణాతులైన కళాకారులకు రెండు రాష్ట్రాల జాతీయస్థాయిలో నంది కళ అవార్డ్సని ప్రధానం చేశారు.

## శ్రీ గండి పోశమ్మ అమ్మవారిని దర్శించుకున్న మంత్రి సత్యకుమార్



**దొరవారిసత్రం - సూర్య వాస్తవం :** బీజేపీ రాష్ట్ర నాయకులు, పార్టీ కార్యకర్తలతో కలిసి పోలవరం ప్రాజెక్టు సందర్శన యాత్రలో భాగంగా కొత్త గోదావరి ఒడ్డున గొందూరు గ్రామంలోని శ్రీ గండి పోశమ్మ అమ్మవారిని గురువారం రాష్ట్ర వైద్య,ఆరోగ్య అండ్ కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పోలవరం ప్రాజెక్టు సకాలంలో పూర్తై రాష్ట్ర రైతాంగానికి సమృద్ధిగా సాగునీరు అందడంతో పాటు ఆంధ్రప్రదేశ్ సస్యశ్యామలంగా విలసిల్లాలని అమ్మవారిని ప్రార్థించారు. అనంతరం పోలవరం జలవిద్యుత్ కేంద్రాన్ని సందర్శించి,ఒక్కోటి 80 మెగావాట్ల సామర్థ్యంతో ఏర్పాటు చేస్తున్న మొత్తం 12 జలవిద్యుత్ ఉత్పత్తి యూనిట్ల (960 మెగావాట్లు) నిర్మాణ పనుల పురోగతిని మంత్రి సత్య కుమార్ పరిశీలించారు.

## "మన ఊరు-మన జెండా" కార్యక్రమంలో పాల్గొన్న "మంత్రి సత్య కుమార్"



**దొరవారిసత్రం - సూర్య వాస్తవం :** బీజేపీ రాష్ట్ర నాయకులు,పార్టీ కార్యకర్తలతో కలిసి పోలవరం ప్రాజెక్టు సందర్శన యాత్రలో భాగంగా తూర్పు గోదావరి జిల్లా ముగ్గళ్ల గ్రామంలో నిర్వహించిన"మన ఊరు--మన జెండా" కార్యక్రమంలో రాష్ట్ర వైద్య,ఆరోగ్య అండ్ కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బీజేపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న కార్యకర్తలను అభినందిస్తూ, పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లేందుకు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

## రైతుల సంక్షేమం, జల వనరుల సమర్థ వినియోగమే ఎన్డీఏ ప్రభుత్వం లక్ష్యం

### - "మంత్రి సత్య కుమార్"



**దొరవారిసత్రం - సూర్య వాస్తవం :** బీజేపీ రాష్ట్ర నాయకులు,పార్టీ కార్యకర్తలతో కలిసి పోలవరం ప్రాజెక్టు సందర్శన యాత్రలో భాగంగా రాజమహేంద్రవరంలోని జాగృతి బ్లడ్ బ్యాంక్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహానికి రాష్ట్ర వైద్య,ఆరోగ్య ఉ కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా భారతదేశ అభివృద్ధి, సుపరిపాలన, జాతీయతకు అటల్ జీ అందించిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు. ఆయన ఆశయాలు, విలువలు ప్రతి కార్యకర్తకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయని పేర్కొంటూ,ప్రజాసేవ, అభివృద్ధి లక్ష్యాలతో పోలవరం ప్రాజెక్టు సందర్శన యాత్రను ప్రారంభించారు. రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధికి కీలకమైన పోలవరం వంటి జాతీయ ప్రాజెక్టులను సకాలంలో పూర్తిచేయడం, రైతుల సంక్షేమం, జల వనరుల సమర్థ వినియోగమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## నూతన కోర్టు భవనాల నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన న్యాయవాదులు



**ఆదోని - సూర్య వాస్తవం :** ఆదోని పట్టణంలో నూతనంగా రానున్న కోర్టు భవనాల నిర్మాణ స్థలాన్ని ఫస్ట్ అడిషనల్ జడ్జి లీలాసాయి సుభాష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు బార్ అసోసియేషన్ నాయకులు మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి హాజీ రజా అహ్మద్, న్యాయవాది జీవన్ సింగ్ పాల్గొన్నారు.కోర్టు భవనాల నిర్మాణం, న్యాయవాదులకు కావాల్సిన సౌకర్యాలు, పార్కింగ్, రిజిస్టర్ విభాగాల గురించి చర్చించారు. త్వరగా నిర్మాణాలు పూర్తి చేసి ప్రజలకు, న్యాయవాదులకు అందుబాటులోకి తేవాలని కోరారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS ADDRESS : # DOOR NO-4-29-A-19-12-, DONTHI STREET, MADANAPALLI, ANNAMAYYA, CHITTOOR, ANDHRA PRADESH - 517325. CELL : 9885404140 ( ASSOCIATE EDITOR -Mohammad Shafi Ahamad 9948461699 )